RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

| హైదరాబాద్ | గురువారం, ఏప్రిల్ 9, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 8 | పేజీలు: 8 | వెల : రూ.1 |
|---|---|---|---|---|---|---|




## పీఓకే విలీనం అడుగులు

# రేవంత్ హిందూత్వ అస్త్రం



**హైదరాబాద్, ఏప్రిల్ 8, (వాయిస్ టుడే )**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలి కాలంలో బాసర, భద్రాద్రి, వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారి తీస్తోంది. కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, ఆధ్యాత్మిక కేంద్రాల పునరుద్ధరణకు వందల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ ఆయన చేస్తున్న పర్యటనలు కేవలం భక్తి కోణంలోనే కాకుండా, ఒక పక్కా రాజకీయ వ్యూహంతో కూడినవిగా భావిస్తున్నారు. తెలంగాణలో బీజేపీ తన హిందూత్వ నినాదంతో బలపడుతున్న తరుణంలో, ఆ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి రేవంత్ రెడ్డి సాఫ్ట్ హిందూత్వ మార్గాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీపై ఉన్న మైనారిటీ అనుకూల పార్టీ అనే ముద్రను చెరిపివేయకుండా మెజారిటీ హిందూ ఓటర్లకు చేరువయ్యేందుకు ఆయన ఈ ఆలయాల అభివృద్ధిని ఒక వేదికగా చేసుకుంటున్నారు. బీజేపీ చేసే మతపరమైన విమర్శలకు అవకాశం ఇవ్వకుండా, తాము కూడా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని గౌరవిస్తామని చేతల్లో చూపిస్తున్నారు.తెలంగాణలో హిందూ ఓట్లే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీకి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో అడ్డుకట్ట వేస్తున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణలోని స్థానిక సెంటిమెంట్లతో ముడిపడి ఉన్న బాసర , భద్రాద్రి , వేములవాడ వంటి క్షేత్రాలకు పెద్దపీట వేస్తున్నారు. బాసర ఆలయ అభివృద్ధికి రూ.225 కోట్లు కేటాయించడం, తిరుమల తరహాలో అక్కడ రాజకీయ కార్యకలాపాలను నిషేధించాలని ఆదేశించడం ద్వారా ఆయన ఆధ్యాత్మికతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే సంకేతాలను ప్రజల్లోకి పంపారు. కేవలం ఆలయాల అభివృద్ధి మాత్రమే కాకుండా, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఆలయాలను బాగు చేయడం ద్వారా ప్రజల మనసు గెలుచుకోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. యాదగిరిగుట్టను బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసినప్పటికీ, భద్రాద్రి వంటి ఇతర కీలక ఆలయాలను వదిలేశారనే విమర్శలు ఉన్నాయి. ఆ లోటును భర్తీ చేస్తూ, భద్రాద్రి మాస్టర్ ప్లాన్‌ను స్వయంగా సమీక్షించడం ద్వారా రేవంత్ రెడ్డి తనను తాను ఒక ప్రజా పక్షపాత ఆధ్యాత్మిక వాది గా ప్రొజెక్ట్ చేసుకుంటున్నారు.రేవంత్ రెడ్డి వ్యూహం కేవలం హిందూత్వకే పరిమితం కాలేదు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు ఆలయాల అభివృద్ధిపై దృష్టి పెట్టడం ద్వారా అన్ని వర్గాల ఓటర్లను ఆకట్టుకోవాలని చూస్తున్నారు. బీజేపీ నాయకులు చేసే యాంటీ-హిందూ విమర్శలకు బాసర, వేములవాడ అభివృద్ధి పనులే సమాధానంగా ఆయన భావిస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఉన్న సంప్రదాయ ఓటు బ్యాంకుతో పాటు, మధ్యతరగతి హిందూ ఓటర్లను కూడా దగ్గర చేసే అవకాశం ఉంది.రేవంత్ రెడ్డి ఆలయాల చుట్టూ తిరుగుతున్న రాజకీయాలు తెలంగాణలో త్రిముఖ పోటీని ఆసక్తికరంగా మార్చాయి. బీజేపీ హిందూత్వ నినాదానికి, కాంగ్రెస్ సాఫ్ట్ హిందూత్వ, అభివృద్ధి నినాదానికి మధ్య ఈ పోటీ సాగుతోంది. ఈ వ్యూహం గనుక ఫలిస్తే, భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ పెరగకుండా అడ్డుకోవడంలో రేవంత్ రెడ్డి విజయవంతమైనట్లే. అయితే, ఈ ఆధ్యాత్మిక పనులు కేవలం శంకుస్థాపనలకే పరిమితం కాకుండా, గడువులోగా పూర్తయితేనే ప్రజల్లో ఆయనపై ఉన్న నమ్మకం మరింత బలపడుతుంది.



## కాళేశ్వరం అవినీతిపై 22న తీర్పు

హైదరాబాద్, ఏప్రిల్ 8, (వాయిస్ టుడే ) : కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అవినీతి కేసు విచారణలో హైకోర్టు తీర్పు మరింత ఉత్కంఠ రేపుతోంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై చేపట్టిన విచారణను ముగించిన హైకోర్టు.. తీర్పును ఈనెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవతకవకలు జరిగాయంటూ గత ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించిన ప్రస్తుత ప్రభుత్వం.. విచారణకు కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే ఆ కమిషన్ రిపోర్టుపై విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును వెలువరించనుంది.కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన.. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు .. తీర్పును వాయిదా వేసింది. ఈనెల 22వ తేదీన తుది తీర్పును వెలువరించనున్నట్లు తెలిపింది. దీంతో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ వీడలేదు. ఈ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు బుధవారం తీర్పును వాయిదా వేసింది.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం,

(మిగతా 2వ పేజీలో)

## కరీంనగర్‌లో బీఆర్ఎస్ ప్లీనరి



**కరీంనగర్, ఏప్రిల్ 8, (వాయిస్ టుడే )**

కేసీఆర్ మాటలనే అస్త్రాలుగా వాడతారు. పదునైన తన డైలాగులతో ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తారు. తీరా చూస్తే ఆచరణలో అవి పెద్దగా ముందుకు సాగవని విమర్శలు ఉన్నాయి. దానికి ఉదాహారణలు కూడా ఉన్నాయి. కేసీఆర్ గత ఏడాది పార్టీ ప్లీనరీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం కనుక చూస్తే తాను ఇక నుంచి జనంలో ఉంటాను అన్ బిగ్ స్టేట్మెంట్ ఇచ్చేశారు. ఈ రోజు నుంచి మీటింగుల మీద మీటింగులే, జనంలో ఉంటూ కాంగ్రెస్ సర్కార్ ని నిలదీస్తామని అన్నారు. కానీ ఆ తరువాత కేరాఫ్ ఫాం హౌస్ గానే కథ సాగింది. మళ్ళీ గత ఏడాది డిసెంబర్ నెలలో కేసీఆర్ మీడియా ముందుకు వచ్చరు. ఆయన మాట్లాడుతూ ఇక మీదట జనంలో ఉంటాం, కొత్త ఏడాది అంటీఅ 2026లో వరసగా అనేక జిల్లాలలో మీటింగ్స్ పెడతాం, ఇక సమరమే అని

(మిగతా 2వ పేజీలో)




## 28న గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన



## అంతర్జాతీయ హోటల్‌గా రుషికొండ

**విశాఖపట్టణం ఏప్రిల్ 8, (వాయిస్ టుడే )**

రుషికొండ భవనాల అదృష్టం త్వరలో మారబోతోంది. ఈ ప్యాలెస్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలనే అంశంపై కేబినెట్ సబ్ కమిటీ కసరత్తును ముగించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఈ భవనాలను ప్రజాధనానికి భారంగా కాకుండా, ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే వనరుగా మార్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నెల 10న జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకుని, అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.గతంలో రుషికొండపై ఉన్న హరిత రిసార్ట్స్ ద్వారా ప్రభుత్వానికి ఏడాదికి సుమారు 7 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేది. కానీ ప్రస్తుతం నిర్మించిన ప్యాలెస్ నిర్వహణకే నెలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చవుతోంది. విద్యుత్ ఛార్జీలు, ఇతర నిర్వహణ ఖర్చులు కలిపి ఏడాదికి 3 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చవుతుండటంతో, ప్రభుత్వం దీనిని ప్రోపర్ యుటిలైజేషన్ చేయాలని నిర్ణయించింది. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, సుమారు 1517 మంది నుంచి సేకరించిన సూచనల ఆధారంగా ప్రభుత్వం ఒక ప్రణాళికను రూపొందించింది. రుషికొండ ప్యాలెస్ నిర్వహణకు ప్రపంచస్థాయి గుర్తింపు ఉన్న లితాజ్ గ్రూప్, ఎట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి నాలుగు ప్రముఖ సంస్థలు ఆసక్తి కనబరిచాయి. ఈ భవనాలను ఒక విలాసవంతమైన హోటల్ లేదా రిసార్ట్‌గా మార్చడం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. ఈ నాలుగు గ్రూపుల్లో ఒకదానికి నిర్వహణ బాధ్యతలు అప్పగించి, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలని

(మిగతా 2వ పేజీలో)

## ప్రేమ, పెళ్లిళ్లకు పేరంట్స్ అనుమతులు



## ధాన్యంతో అన్నదాల నిరీక్షణ



**నిజామాబాద్, ఏప్రిల్ 8, (వాయిస్ టుడే )**

మార్చి మూడో వారం నుంచే వరి కోతలు ప్రారంభమై ప్రస్తుతం వేగంగా సాగుతున్నాయి. రైతులు పెద్ద ఎత్తున ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తరలిస్తున్నప్పటికీ కొనుగోళ్లు జరగక పోవడంతో నిల్వ సమస్యలు తీవ్రంగా మారాయి. పదిహేను రోజులుగా రైతులు ధాన్యాన్ని కుప్పలుగా వేసి కొనుగోళ్ల కోసం ఎదురు చూస్తున్నా, ఇప్పటి వరకు ఒక్క క్వింటాల్ కూడా అధికారికంగా కొనుగోలు కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఏర్పాటు చేయాల్సిన 22 ఐకేపీ, 5 పిఎసిఎస్, 3 మెప్మా కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదు. గతంలో కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లోనే రైతులు ధాన్యం రాశులు పోసి వేచి చూస్తున్నారు. ధాన్యం పండించి కోత కోసిన అన్నదాతలకు నిరీక్షణ (మిగతా 2వ పేజీలో)

వాయిస్

గురువారం, ఏప్రిల్ 9, 2026

# కాళేశ్వరం అవినీతిపై 22న తీర్పు

సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం.. వాటి నిర్వహణలో జరిగిన అవకతవకలు జరిగాయని పేర్కొన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఒక కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే ఆ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో బీఆర్ఎస్ నేతలు పిటిషన్లు దాఖలు చేయగా.. వాటిపై నేటితో వాదనలు ముగిశాయి. ఈ క్రమంలోనే ఈ నెల 22వ తేదీన తుది తీర్పు వెలువరించనున్నట్లు హైకోర్టు తేల్చి చెప్పింది.2024 మార్చి 14వ తేదీన జీవో నంబర్ 6ను జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. మాజీ మంత్రి హరీష్ రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ అధికారి ఎస్.కె. జోషి సహా పలువురు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారుజస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ ప్రక్రియలో రూల్స్‌ను ఉల్లంఘించారంటూ పిటిషనర్లు వ్యాఖ్యానించారు. తమపై అభియోగాలు మోపే ముందు.. తమ వైపు నుంచి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వాదనలను పరిగణనలోకి తీసుకోలేదని వారు ఆరోపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్

**విచారణ..**

సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా సాగుతోందని హైకోర్టుకు తెలిపారు.అయితే తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం.. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే తన రిపోర్టును తయారు చేసిందని సర్కార్ హైకోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లకు నోటీసులు ఇచ్చి.. రూల్స్ ప్రకారమే ముందుకు వెళు న్నామని.. అందుకే కమిషన్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం.. అటు ప్రభుత్వం తరఫు వాదనలు, ఇటు పిటిషనర్ల తరఫు వాదనలను సుదీర్ఘంగా విన్న అనంతరం.. ఇవాళ ఇవ్వాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. దీంతో ఈనెల 22వ తేదీన ఏం తీర్పు రానుంది అనేది రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. హైకోర్టు ఇచ్చే తీర్పు ఆధారంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతుందా లేదా అనే దానిపై ఉత్కంఠ వీడనుంది.



## కాళేశ్వరం, దేవాదుల మోటార్లను పాడు చేస్తున్నారా? హరీశ్‌రావు లేఖ

ప్రతిష్టాత్మక కాళేశ్వరంతో పాటు దేవాదుల ప్రాజెక్టుల మోటార్లను కాంగ్రెస్ ప్రభుత్వం పాడుచేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడం వల్ల వాటి పనితీరు దెబ్బతింటుందని, కనీసం అవగాహన లేదా అంటూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ప్రాజెక్టులకు సంబంధించిన భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ఆన్ ఆఫ్ చేసి అశాస్త్రీయంగా వర్క్ చేస్తున్నారని హరీష్ రావు విమర్శించారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే ప్రమాదం ఉందని.. వీటిని గత తమ ప్రభుత్వంపై నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని లేఖలో ప్రశ్నించారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యంగా భావించాలా ? లేక ఉద్దేశపూర్వకంగానే జరుగుతున్న కుట్రనా? అని నిలదీశారు.భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసి ఉంటాయి. కానీ వాటిని పదే పదే ఆన్ చేయడం, ఆఫ్ చేయడం చేస్తే తీవ్ర నష్టం తప్పదని హెచ్చరించారు. ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులపై రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు సరిగ్గా లేదన్నారు. మోటార్లను ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం శాస్త్రీయంగా ఆన్ ఆఫ్ చేయాలని సూచించారు.




# పీఓకే విలీనం అడుగులు...

శ్రీనగర్, ఏప్రిల్ 8, (వాయిస్ టుడే ) : 'పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) మళ్లీ భారత్‌లో అంతర్భాగం కాబోతోందా అంటే అవుననే అంటున్నారు విశ్లేషకులు. మౌద్యుల సంఘం అధ్యక్షుడు చేసిన ఈ వ్యాఖ్య కేవలం ఒక అభిప్రాయం కాదు.. భౌగోళిక, రాజకీయ మార్పులకు అద్దం పడుతోంది. పీవోకేలోని ముస్లింల మనస్తత్వంలో వస్తున్న మార్పు, పాకిస్తాన్‌పై వారిలో పెరుగుతున్న వ్యతిరేకత కారణమంటున్నారు.పీవోకేలోని ముస్లింలలో గతంలో ఉన్న భారత వ్యతిరేక ధోరణి ఇప్పుడు గణనీయంగా మారింది. 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో జరిగిన అభివృద్ధి, పర్యాటకం పెరుగుదల, ఉద్యోగావకాశాల పెరుగుదల వంటివి పీవోకే ప్రజల వైఖరిలో మార్పు తెస్తున్నాయి. తాము పాకిస్తాన్‌లో ఉండి అభివృద్ధికి దూరమయ్యామని వారు గుర్తిస్తున్నారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లపై పీవోకే ముస్లింలలో ఉన్న అనుకూలత క్షీణించింది. పాకిస్తాన్ తమను కేవలం భారత్‌పై కుట్రలకు ఉపయోగించుకుంటోందని, తమ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని వారు గుర్తిస్తున్నారు. పాక్, బంగ్లాదేశ్ అనుకూలులలో కూడా భారత్ పట్ల అభిమానం పెరుగుతోంది.పాకిస్తాన్ ప్రభుత్వం పీవోకే ప్రజలపై చూపిస్తున్న నిర్లక్ష్యం, అణచివేత ప్రజలలో తిరుగుబాటుకు కారణమవుతోంది. పీవోకేలోని వనరులను పాకిస్తాన్ దోచుకుంటోంది. గోధుమ పిండిపై సబ్సిడీ లేదు, విద్యుత్ కోతలు, నిరుద్యోగం తాండవిస్తున్నాయి. పీవోకే అసెంబ్లీలో పాకిస్తాన్‌లో నివసిస్తున్న కాశ్మీరీ శరణార్థుల కోసం కేటాయించిన 12 సీట్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 సెప్టెంబర్‌లో చరిత్రలోనే అతిపెద్ద నిరసన జరిగింది. పాక్ సైన్యం కాల్పుల్లో ఇద్దరు చనిపోయారు, 22 మంది గాయపడ్డారు. ఇంటర్నెట్ నిలిపివేత, పోలీసుల మోహరింపు జరిగాయి. పాకిస్తాన్ పీవోకేను ఉగ్రవాద స్థావరంగా మార్చి, యువకులను ఉగ్రవాదులుగా మార్చి భారత్‌పై పంపుతోంది. ఇది స్థానికులకు ప్రమాదకరంగా మారింది.ఈ పరిణామాల నేపథ్యంలో పీవోకే ప్రజలు తమ స్వరం వినిపిస్తున్నారు. పీవోకేలోని రాజకీయ కార్యకర్త అమ్జద్ అయూబ్ మీర్జా వీడియో ద్వారా, 'పాకిస్తాన్ తీరుతో విసిగిపోయాం, భారత్‌లో విలీనం కావాలి' అని డిమాండ్ చేశారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, 'పీవోకేలోని ప్రజలే భారత్‌లో విలీనం కావాలని డిమాండ్ చేస్తున్నారు. అది త్వరలోనే జరుగుతుంది' అని ప్రకటించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా, 'పీవోకే భారత్‌లో భాగమే, ఎప్పటికైనా స్వాధీనం చేసుకుంటాం' అని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు ప్రధాని మోదీ పది రోజుల్లో మూడు సార్లు పీవోకే గురించి ప్రస్తావించారు.పీవోకే భారత్‌లో విలీనం అనేది ఇక ఊహాగానం కాదు. అది సాధ్యమయ్యే లక్ష్యంగా మారింది. పాకిస్తాన్ తన తప్పుడు విధానాలతో పీవోకే ప్రజలను భారత్ వైపు నెడుతోంది. ముస్లింల మనస్తత్వంలో వస్తున్న మార్పు, పాకిస్తాన్ పట్ల వ్యతిరేకత పెరగడం ఇవన్నీ భారత్‌కు అనుకూలంగా మారుతున్న సంకేతాలు.

# ధాన్యంతో అన్నదాల నిరీక్షణ

తప్పడం లేదు. మండలంలోని పలు గ్రామాలలో గత పది, పదిహేను రోజుల నుండి వరి కోతలు మొదలయ్యాయి. వరి కోతలు మొదలై చేతికొచ్చిన పంటను కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించి ఆరబోసుకున్నారు. ఇంకా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం అన్నదాతలను ఒకింత ఆందోళనకు గురి చేస్తుంది. మండలంలో దాదాపు 25 శాతం వరి పొలాలు కోతలు పూర్తయ్యాయి. అయినా ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో కొంతమంది రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి నష్టపోవాల్సిన పరిస్థితి వస్తోంది. ఇప్పటి వరకు మంగపేట మండలంలో ఎక్కడా కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఊసే లేదు. దీనికి తోడు గత నాలుగు రోజులుగా వాతావరణంలో వచ్చిన మార్పులకు అన్నదాతలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం, వర్షాలు పడే అవకాశాలు కనబడుతుండడంతో కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతాంగం కోరుతుంది పలు గ్రామాలలో గత పది, పదిహేను రోజుల నుండి వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు రోజుల నుండి ఆకాశం మబ్బుగా ఉంది. ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్థితి. వర్షం వస్తే కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం తడిచిపోయే అవకాశం ఉంది. దీంతో రైతులకు నష్టం వాటిల్లుతుంది. మండలంలో ఒకటి, రెండు చోట్ల లాంఛనంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పత్రికలకు ప్రకటనలు ఇవ్వడమే తప్ప మండలంలో ఇప్పటి వరకు ఎక్కడా ఒక్క బస్తా వడ్లను కూడా కొనలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి.

కలవరపడుతున్న రైతులు.. ఎండల కారణంగా తేమ శాతం అనుకూలంగా ఉన్నప్పటికీ, అకాల వర్షాల భయం రైతులను కలవరపెడుతోంది. ఇతర ప్రాంతాల్లో



వారం రోజుల క్రితమే ధాన్యం కేంద్రాలకు రాక ప్రారంభమైనప్పటికీ, కొనుగోళ్లు ఎక్కడా ప్రారంభం కాలేదని రైతులు చెబుతున్నారు. ధాన్యం కుప్పలుగా పేరుకుపోవడంతో వాటి రక్షణ కూడా సమస్యగా మారింది. ప్రస్తుత పరిస్థితుల ప్రకారం పూర్తిస్థాయిలో కొనుగోళ్లు ప్రారంభం కావడానికి ఇంకా సమయం పట్టే అవకాశముందని తెలుస్తోంది. ఇదే సమయంలో అకాల వర్షాలు, వడగండ్ల వానల ముప్పు ఉండటంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి తమను మండల రైతులు కోరుతున్నారు.వడ్లను గతంలో ధాన్యం కొనుగోలు చేసిన చోటుకు తీసుకువచ్చి 10 రోజులు అవుతోంది. కొనుగోలు కేంద్రం ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియట్లేదు. ఇప్పటి వరకు ఇక్కడ ఈ విధమైన ఏర్పాట్లు చేయలేదు ఈడ పరిస్థితి చూస్తుంటే ఇంకా సమయం పట్టేటట్టు ఉంది.

# కరీంనగర్‌లో బీఆర్ఎస్ ప్లీనరి

గర్జించారు. కానీ అది కూడా జరగలేదు. చూస్తుండగానే ఏడాది గడచిపోయింది. ఇక ఈసారి ప్లీనరీ ఎక్కడ అన్న చర్చ బీఆర్ఎస్ పార్టీలో సాగుతోంది. అయితే ఉమ్మడి కరీం నగర్ జిల్లాలో నిర్వహిస్తారు అని అంటున్నారు. దానికి కారణం ఉత్తర తెలంగాణాలో బీఆర్ఎస్ కారు జోరు తగ్గిది అన్న భావన ఉండడమే. 2023 ఎన్నికల్లో కూడా బలమైన ఈ ప్రాంతంలో సరిగా వర్క్ చేసుకోకపోవడం వల్ల దక్కాల్సిన సీట్లు కూడా దక్కలేదు అన్న భావనతో బీఆర్ ఎస్ పెద్దలు ఉన్నారుట. ఉద్యమ కాలం నుంచి కూడా తమకు అన్ని విధాలుగా కలిసి వచ్చి అచ్చి వచ్చిన ఉమ్మడి కరీంనగర్ లోనే ప్లీనరీ పెడితే అది మంచి ఊపు ఇస్తుందని ఆ మీదట రానున్న కాలమంతా బీఆర్ఎస్ కారు స్పీడ్ అందుకుంటుందని లెక్కలేస్తున్నారు అంతే కాదు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించే భారీ ప్లీనరీలోనే కాంగ్రెస్ కి రాజీనామా చేసి బయటకు వచ్చిన సీనియర్ నేత మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డిని కండువా కప్పి చేర్చుకుంటారు అని అంటున్నారు. ఆ విధంగా తమ బలం పెరిగింది అన్న సందేశాన్ని ఈ సభ సాక్షిగా ఇస్తారు అని అంటున్నారు. రాజకీయ అనుభవంలోనూ సీనియారిటీలోనూ కేసీఆర్ కి సమకాలీనుడు సరి జోడు అయిన జీవన్ రెడ్డి చేరికను కూడా ఒక సంబరంగా నిర్వహించి క్యాడర్ కి సందేశం ఇవ్వాలని చూస్తున్నారుట. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్లీనరీ తరువాత అయినా కేసీఆర్ జనంలోకి వస్తారా గట్టిగా మాట్లాడుతారా అన్న చర్చ సాగుతోంది. ఈ నెల 27న బీఆర్ఎస్ ప్లీనరీ ఉంది. ఆ సభలో కేసీఆర్ ఏమి మాట్లాడుతారు అన్నది కూడా అంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే గత ప్లీనరీలో కేసీఆర్ ప్రసంగంలో పస లేదని సొంత కుమార్తె నాటి బీఆర్ ఎస్ మహిళా నాయకురాలు అయిన కవిత సంధించిన లేఖాస్త్రాలు అప్పట్లో వైరల్ అయ్యాయి. బీజేపీని విమర్శించడంలో పెద్దగా ఫోకస్ పెట్టలేదని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. మరి ఈసారి కేసీఆర్ ఏ అస్త్రాలను సిద్ధం చేసుకుని సభకు వస్తున్నారో చూడాల్సి ఉంది అని అంటున్నారు.

# 28న గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపన

విశాఖపట్టణం, ఏప్రిల్ 8, (వాయిస్ టుడే ) : రాష్ట్రంలో ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. విశాఖపట్నం జిల్లాలో ఈ నెల 28వ తేదీన శంకుస్థాపన చేయనున్నారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ తో పాటు గూగుల్ సంస్థకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. అంతర్జాతీయ దిగ్గజ సంస్థ గూగుల్ అమెరికావెలుపల అత్యధిక పెట్టుబడి 15 బిలియన్ డాలర్ల (రూ.1.35 లక్షల కోట్లకు పైగా) వ్యయంతో చేపడుతున్న మొదటి ప్రాజెక్టు ఇదే కావడం విశేషం. వెయ్యి మెగావాట్ల సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ను నిర్మించనున్నారు. 2028 చివరికి డేటా సెంటర్ పనులు పూర్తి చేసి, ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెబుతున్నారు. గూగుల్ డేటా సెంటర్కు మూడు చోట్ల మొత్తం 601.4 ఎకరాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. విశాఖ జిల్లా ఆనందపురం తర్లువాడలో 266.6 ఎకరాలు, విశాఖ గ్రామీణ మండలం అడవివరంలో సింహాచలం దేవస్థానానికి చెందిన 160 ఎకరాలు, అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఏపీఐఐసీకి చెందిన 174.8 ఎకరాలు కేటాయించారు.గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్, అదానీ ఇన్ఫ్రా భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారుగూగుల్ సంస్థ ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్ల కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ గత ఏడాది అక్టోబర్ 14న ఎంవోయూపై సంతకాలు చేశాయి. అవసరమైన భూమిని ప్రభుత్వం గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు అప్పగించింది. మూడు డేటా సెంటర్ల ఏర్పాటుతో విశాఖపట్నం ఆసియాలోనే అతి పెద్ద డేటా సెంటర్ క్లస్టర్‌గా గుర్తింపు పొందే అవకాశం ఉంది. దీనికోసం 601.40 ఎకరాలను ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది.విశాఖపట్టణం తీర ప్రాంతం కావడంతో ఇక్కడి నుండి సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థల ద్వారా నేరుగా అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల విశాఖ నగరం అంతర్జాతీయ డేటా కనెక్టివిటీ ప్రధాన కేంద్రంగా మారనుంది.

# ప్రేమ, పెళ్లిళ్లకు పేరంట్స్ అనుమతులు

గాంధీనగర్ ఏప్రిల్ 8, (వాయిస్‌టుడే) : గుజరాత్‌లో ఇకపై ప్రేమ వివాహం చేసుకోవడం అంత సులువు కాదు. ఇంట్లో తెలియకుండా పెళ్లి చేసుకుని, ఆ తర్వాత రిజిస్ట్రేషన్ చేయించుకుందామనుకునే ప్రేమికులకు గుజరాత్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. వివాహ రిజిస్ట్రేషన్ చట్టానికి చేసిన తాజా సవరణల ప్రకారం, పెళ్లి చేసుకోబోయే



జంట తాము ఈ విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామో లేదో అధికారికంగా ప్రకటించాల్సి ఉంటుంది. అంతేకాదు, వారి ఆధార్ కార్డులు, ఫోన్ నంబర్లు , అడ్రస్ వివరాలను రిజిస్ట్రార్ కార్యాలయంలో సమర్పించడం తప్పనిసరి చేశారు.ఈ కొత్త నిబంధనల్లో అత్యంత కీలకమైన అంశం తల్లిదండ్రులకు నోటీసు . జంట దరఖాస్తు చేసుకున్న 10 వర్కింగ్ డేస్‌ల్లో, రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి వారి తల్లిదండ్రులకు వాట్సాప్, ఎస్సెమ్మెస్ లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సమాచారం వెళ్తుంది. అంటే, ఇంట్లో చెప్పకుండా పెళ్లి చేసుకోవాలనుకునే వారి గుట్టును ప్రభుత్వమే నేరుగా తల్లిదండ్రులకు విప్పుతుందన్నమాట. సనాతన సంప్రదాయాలను రక్షించేందుకు , మోసపూరిత వివాహాలు అంటే లవ్ జిహాద్ వంటివి అరికట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు గుజరాత్ హోం మంత్రి హర్ష్ సంఘ్వి చెబుతున్నారు. మరో ముఖ్యమైన మార్పు 30 రోజుల వెయిటింగ్ పీరియడ్ . దరఖాస్తు చేసుకున్న వెంటనే పెళ్లి సర్టిఫికేట్ రాదు. కనీసం 30 రోజుల పాటు వేచి ఉండాలి. ఈ గడువులోగా పెళ్లికి సంబంధించి ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే, వాటిని అధికారులు పరిశీలిస్తారు. అలాగే, పెళ్లి ఫోటోలు, వివాహ ఆహ్వాన పత్రిక , సాక్షుల వివరాలను కూడా ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దీనివల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మైనార్టీ దాటినా తమకు నచ్చిన వారిని పెళ్లి చేసుకునే స్వేచ్ఛను ఈ చట్టం హరిస్తోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని హక్కుల కార్యకర్తలు విమర్శిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రమేయం పెంచడం వల్ల ప్రేమ జంటలపై దాడులు , వేధింపులు పెరిగే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఈ ముసాయిదాపై ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్న ప్రభుత్వం, త్వరలోనే దీనిని పూర్తిస్థాయి చట్టంగా అమలు చేయనుంది.

# అంతర్జాతీయ హోటల్‌గా రుషికొండ

ప్రభుత్వం భావిస్తోంది. ప్యాలెస్‌ను కమర్షియల్ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నప్పటికీ, సామాన్య ప్రజలు కూడా ఆ భవనాలను సందర్శించేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. ఇది కేవలం ఒక రహస్య బంగ్లాగా మిగిలిపోకుండా, విశాఖ పర్యాటకంలో ఒక భాగంగా మార్చాలని కేబినెట్ సబ్ కమిటీ ప్రతిపాదించింది. ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు, ప్రజలకు కూడా దీని వల్ల ప్రయోజనం ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈనెల 10న కేబినెట్ ఆమోదం పొందిన వెంటనే ఈ విలాసవంతమైన భవనాల కొత్త రూపం ఖరారు కానుంది.

# కూకట్‌పల్లిలో చలివేంద్రం ఏర్పాటు --
# పాదచారులకు చల్లని మజ్జిగతో ఉపశమనం

## - స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాధవరం కాంతారావు




కూకట్ పల్లి: ఏప్రిల్ 8(వాయిస్ టుడే): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో సోమవారం కూకట్ పల్లి భాజపా కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి అసెంబ్లీ సీనియర్ నాయకులు సూర్య రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం పాదచారులు, స్థానిక ప్రజలకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. మండుతున్న ఎండలో ప్రయాణించే ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతో ఉపశమనం కలిగించింది. ఈ సందర్భంగా సూర్య రావు మాట్లాడుతూ, వేసవి తీవ్రత పెరుగుతున్న ఈ సమయంలో పాదచారులు, పనుల నిమిత్తం బయటకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ఎంతో ఉప యోగక రమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న కాంతారావు ను అభినందించారు. భవిష్యత్తులో కూడా స్వచ్ఛభారత్ అభియాన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ, తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ రావు, పద్మయ్య, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ గౌడ్, జనరల్ సెక్రటరీ గోపి, సెక్రటరీ సూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్, సుపరిపాలన జిల్లా జాయింట్ కన్వీనర్ నర్వ పవన్, ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలు రేవతి, మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగలక్ష్మి, విజయ, జీవన్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస చారి, విద్యుత్ తదితరులు పాల్గొన్నారు. ఈ చలివేంద్రం ద్వారా రోజువారీగా అనేకమంది ప్రజలకు చల్లని పానీయాలు అందిస్తూ, వేసవి వేడి నుంచి ఉపశమనం కల్పించడం విశేషంగా నిలుస్తోంది.



## కుత్బుల్లాపూర్ సుచిత్రలో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభం

### – మహిళా సాధికారతకు మరో అడుగు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్రలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంటీన్‌ను ప్రారంభించామని తెలిపారు. ఈ క్యాంటీన్‌ను మంతన్న చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంటూ, మహిళా సాధికారత దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని, మహిళా స్వయం ఉపాధికి తోడ్పాటు అందించడం, ప్రజలకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా ఈ క్యాంటీన్ ఏర్పాటు చేయబడింది తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాముని శ్రవణ్ ముదిరాజ్, బేకు శ్రీనివాస్, లక్ష్మీ చౌదరి, మైసీ శ్రీనివాస్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, రంగయ్య, బాలప్ప, సుజాత యాదవ్, నాగ, రేవతి, మాధురి, కూన చింటూ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.



## ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నాం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల ప్రకటించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ మరియు త్వరలో ప్రకటించబోయే డివిజన్ కమిటీలపై వారు చర్చించారు, నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై తీసుకోవలసిన అంశాలపై మహేష్ కుమార్ గౌడ్ పలు సలహాలు సూచనలు చేశారు.అదేవిధంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా కృషి చేయాలని కోరినట్లు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ తెలిపారు.



## యాదాద్రి కొండ పై పోలీస్ వారి స్వచ్ఛ భారత్

యాదగిరిగుట్ట, (వాయిస్ టుడే): టీజీ ఎస్పీఎఫ్ స్వాతి లాక్రా ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట ఆలయ భద్రతా విభాగం సిబ్బంది బుధవారం యాదగిరిగుట్ట కొండ పై నుండి వైకుంఠ ద్వారం మెట్ల దారి వరకు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులకు కలిగే అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ సిబ్బందికి సహాయం చేసే ఉద్దేశ్యంలో భాగంగా మెట్ల దారి గుండా ఉన్న చెత్త సేకరించి ట్రాక్టర్ ద్వారా తరలించామని ఇన్స్పెక్టర్ కె. శేషగిరి రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవి, ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సునీల్ గౌడును హైకోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేస్తున్న భువనగిరి బార్ కౌన్సిల్ సభ్యులు బబ్బురి హరినాథ్ గౌడ్, వల్లందాస్ వెంకట్ గౌడ్, గోదా వెంకటేశ్వర్లు, జి గోపాల్ రెడ్డి, గాదపాక శంకర్, ముద్దసాని చంద్రశేఖర్, కె.వి ప్రసాద్, లింగస్వామి, రాజు దృశ్యం.

– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి)



## ఘనంగా అంజి ముదిరాజ్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం లో అంజి ముదిరాజ్ వారి మిత్రుల సమక్షంలో కేకు కట్ చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎరుకల రాజు మాట్లాడుతూ అంజి ముదిరాజ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడు ఆశీషులు ఎల్లపుడు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేణు ముదిరాజ్, విజయ్ గౌడ్, భారత్ గౌడ్ ,జొన్నవాడ రాజు , తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు ఎంపీలు వద్దిరాజు, దీవకొండలు ఆశీస్సులు

హైదరాబాద్: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు తదితర ప్రముఖులు నూతన వధూవరులు అభిషేక్--దివ్యలకు తమ ఆశీస్సులు అందజేశారు. ఐఆర్ఎస్ రిటైర్డ్ అధికారి పీ.వి.రావు -- వసంతలక్ష్మి దంపతుల కనిష్ఠ కుమారుడు అభిషేక్ వివాహం, డాక్టర్ వై.కృష్ణమోహన్ -- డాక్టర్ నాగజ్యోతి దంపతుల కుమార్తె దివ్యతో హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ ప్రాంగణంలో బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావులు అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వేడుకకు పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఎంపీ వద్దిరాజుకు "అక్షర కానుక" బహుకరణ

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కు ప్రముఖ గాయకుడు ఓరుగంటి మధు ప్రత్యేకంగా రూపొందించిన "అక్షర కానుక"ను బహుకరించారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాస్తవ్యుడైన మధు, తన అభిమానాన్ని వ్యక్తపరుస్తూ ఎంపీ రవిచంద్ర పేరులోని అర్థం, ఆయన వ్యక్తిత్వం మరియు సేవలను ప్రతిబింబించేలా ఈ "అక్షర కానుక"ను రూపొందించారు. ఈ కానుకను ఫోటోతో పాటు ఫ్రేమ్ కట్టించి సుప్రసిద్ధ గాయకురాలు అరుణోదయ విమలక్క ద్వారా అందజేశారు.

శుక్రవారం హైదరాబాద్‌లో ఎంపీ రవిచంద్రను కలిసి మధుతో పాటు సౌండ్ ఇంజనీర్ రవి ఈ కానుకను సమర్పించారు. అదేవిధంగా, హన్మకొండ సుబేదారిలో త్వరలో ప్రారంభించనున్న "వీఆర్సీ (VRC)" రికార్డింగ్ స్టూడియో మరియు డీజే సౌండ్స్‌కు సంబంధించిన బ్రోచర్‌ను కూడా ఎంపీ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా మధు ప్రతిభను అభినందించిన ఎంపీ వద్దిరాజు, ఆయనకు తన ఆశీస్సులు అందజేశారు.



## సహస్ర చండీకా మహాయజ్ఞానికి ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

హైదరాబాద్: కర్నాటక రాజధాని బెంగళూరులోని అనెకల్ శ్రీశంకరాచార్య ఆశ్రమం పరిధిలో ఉన్న శ్రీసాయి రుక్మిణీ మహల్ ప్రాంగణంలో ఈనెల 20 నుంచి 26వ తేదీ వరకు సహస్ర చండీకా మహాయజ్ఞం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మహాయజ్ఞానికి హాజరు కావలసిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించారు. బెంగళూరుకు చెందిన న్యూ బెల్డవిన్ విద్యాసంస్థలు మరియు శ్రీ సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ మహాయజ్ఞం జరగనుంది. న్యూబెల్డవిన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ కే. వేణుగోపాల్, కొణిదెల చంద్రకాంత్ లు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర క్యాంప్ కార్యాలయంలో కలిసి మహాయజ్ఞం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజుతో పాటు ఆయన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్‌ను కూడా వేణుగోపాల్ ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## బీసీ జన జాగరణ జాతరకు ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



హైదరాబాద్: బీసీల చైతన్యమే లక్ష్యంగా, తమ హక్కుల సాధనే ధ్యేయంగా "మన ఆలోచన సాధన సమితి (ఏంఏఎస్ఎస్ఎస్)" ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన ఆదివారం హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో "బీసీ జన జాగరణ జాతర" నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు, ఆహ్వాన కమిటీ సభ్యులు కోల భాస్కర్ రావులు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ మరియు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. రాజకీయాలకు అతీతంగా అన్ని సబ్బండ కులాలను సంఘటితం చేస్తూ, బీసీలకు న్యాయమైన హక్కుల సాధన లక్ష్యంగా ఈ జాతరను నిర్వహిస్తున్నామని నర్సింగ్ రావు, భాస్కర్ రావులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది హాజరవుతారని వారు పేర్కొన్నారు.



# వెలుగుమట్ల బాధితులకు కూల్చిన చోటే అందరికీ ఇళ్ళు కట్టించాలి

**రాష్ట్రవ్యాప్త సమస్యగా మారకముందే పరిష్కరించాలి**

**సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ**

సికింద్రాబాద్,ఏప్రిల్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): వెలుగు మట్ల సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారం కాలేదని, అది రాష్ట్ర వ్యాపిత సమస్యగా మారక ముందే రేవంత్ సర్కార్ యుద్ధ ప్రాతిపదికన ఈ సమస్యను పరిస్కరించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద గల ధర్నా చౌక్ లో సిబిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య అధ్యక్షతన ప్రజా ధర్నాను నిర్వహించారు. సిపిఐ (ఎం- ఎల్ ) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జెవి చలపతిరావు, సీపీయం రాష్ట్ర నాయకులు బండారు రవి కుమార్, సిపిఐ రాష్ట్ర నాయకులు బోస్, ఎంసిపిఐ (యు )రాష్ట్ర నాయకులు వరి కుప్పల వెంకన్న, సిపిఐ (ఎం-ఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా లు మాట్లాడుతూ వెలుగుమట్ల బాధితులకు ప్రభుత్వం ఉచితంగా "కూల్చిన చోటనే అందరికీ ఇల్లు కట్టించాలని" డిమాండ్ చేశారు. కొంతమందికి ఇల్లు కట్టిస్తామని చెప్పి ,పట్టా కాగితాలు ఇచ్చి సమస్య అయిపోయిందని చేతులు దులుపుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించడం అన్యాయమన్నారు. కేవలం 400 మందికి ఇల్లు కట్టిస్థామని, మిగతా 700 మంది బాధితులకి మొండి చెయ్యి చూపించడం దారుణమైన విషయం అన్నారు. వెలుగుమట్ల లోని మొత్తం 61 ఎకరాల్లో గల భూదాన్ భూమి ఏమిలేని పేదలకు, నిరుపేదలకు చెందాలని ప్రభుత్వం పై తీవ్ర ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పేదలకు నివాసం కోసం ఇండ్లను ప్రభుత్వం ఇవ్వడం అనేది బాధ్యత గా ఉండాలన్నారు. అది పేదల హక్కు అని పాలకులు, ప్రభుత్వం ఇకనైనా గుర్తించాలని తెలియ చెసారు. వెలుగుమట్ల లో పేదలందరికీ నివాస గృహాన్ని కల్పించడం కోసం జరుగుతున్న ఈ పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు,బుద్ధి జీవులు బల పరచాలని కోరారు. ఈ ధర్నాలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, జర్నలిస్టు మన తొలి వెలుగు రఘు, కాళోజి టీవీ దాసరి శ్రీనివాస్,సిపిఐ (ఎం-ఎల్ ) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాధినేని వెంకటేశ్వర్ రావు,ఆవూరి మధు, కె. గోవర్ధన్, పి ఓ డబ్ల్యు జాతీయ నాయకులు వి.సంధ్య, జి. ఝాన్సీ, సి ఎల్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు. ఓ పి డి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జతిన్ కుమార్,ప్రధాన కార్యదర్శి విజయంధర్ రావు, మూసి బచావో ఆందోళన నాయకురాలు మంజుల, తెలంగాణ ఐక్య ఉద్యమ నాయకులు దేశాయ్ కరుణాకర్ రెడ్డి, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు మహేష్, ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ పాల్గొని మాట్లాడారు.

# యువత నైపుణ్యాలను పెంపొందించేందుకు ఓయూలో ప్రత్యేక ఉచిత శిక్షణ

**రెండు రోజుల ఎంప్లాయిబిలిటీ స్కిల్ ట్రైనింగ్..**

సికింద్రాబాద్, ఏప్రిల్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): యువత నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో ప్రత్యేక రెండు రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ఉపాధి శిక్షణ శాఖ మరియు నిర్మాణ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ట్రైనింగ్‌ను బుధవారం యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ ఒగైడెన్స్ బ్యూరో డిప్యూటీ చీఫ్ టీ. రాము, యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డా. దుర్గేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, విద్యార్థులు ఆధునిక ఉద్యోగ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ టెక్నిక్స్, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లో ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మొదటి రోజు నిర్వహించిన కార్యక్రమానికి 21 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# జార్జి రెడ్డి సంస్మరణ కార్యక్రమాలు జయప్రదం చేయండి

**జార్జిరెడ్డి పి డి ఎస్ యు...**

**జార్జిరెడ్డి వర్ధంతి గోడపత్రిక ఆవిష్కరణ...**

సికింద్రాబాద్, ఏప్రిల్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా అరుణ తార, ఇండియన్ లెజెండరీ స్టూడెంట్ లీడర్ జార్జి రెడ్డి 54 వ వర్ధంతి సందర్భంగా ఆయన అమరత్వాన్ని స్మరిస్తూ జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో ఏప్రిల్ 08 నుండి 14 వరకు నిర్వహించనున్న సంస్మరణ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరుతూ జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్. నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె. స్వాతి లు పాల్గొని ప్రసంగించారు. జార్జిరెడ్డి కేవలం ఒక విద్యార్థి నాయకుడు మాత్రమే కాకుండా, సమాజ మార్పు కోసం పోరాడిన మహత్తర విప్లవ చైతన్యంగా నిలిచారనిపేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎమినెంట్ రీసెర్చ్ స్కాలర్ గా, గోల్డ్ మెడలిస్ట్ గా తన ప్రతిభను చాటుతూ విద్యార్థి ఉద్యమాలకు కొత్త దిశానిర్దేశం చేసిన విద్యార్థి నేత అని తెలిపారు. విద్యారంగం లోనీ వివక్ష, ఆధిపత్యాల ను నిర్మూలించేందుకు జార్జిరెడ్డి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.విద్య అందరికీ సమాన హక్కుగా మారాలని ఆయన పోరాటం సాగించారని గుర్తు చేశారు. సమాజంలో పేరుకుపోయిన అసమానతలు, ఆధిపత్య ధోరణులు, అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన చేసిన నిరంతర పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయక మని అన్నారు. దేశంలో ప్రస్తుతం పెరుగుతున్న నిరుద్యోగం, విద్యా ప్రైవేటీకరణ, సామాజిక అసమానతల నేపథ్యంలో జార్జి రెడ్డి ఆలోచనలు మరింత ప్రాసంగికమయ్యాయని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజ సమస్యలపై అవగాహన పెంచుకొని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.నిర్వహించనున్న సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా సెమినార్లు, చర్చా వేదికలు, ఫోటో ఎగ్జిబిషన్లు, స్మృతిలో వాక్, బృంద చర్చలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ నాయకులు నవ్య శ్రీ, రంజిత్,నూతన్, అక్బర్, అశోక్, మారుతి, బాలకృష్ణ, చేతన్, సురేష్, రమేష్, ప్రణవి, సింధు, వెంకటేష్, వినీల్, శివ తదితరులు పాల్గొన్నారు.


# అల్లాపూర్‌లో బండి రమేష్ పాదయాత్ర బస్తీ సమస్యలపై స్పందన.. చెరువుల పరిరక్షణకు కఠిన చర్యలు

కూకట్ పల్లి: ఏప్రిల్ 8(వాయిస్ టుడే): ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనకు కట్టుబడి ఉందని, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తెలిపారు. బుధవారం అల్లాపూర్ డివిజన్‌లోని రాజీవ్ గాంధీ నగర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిపై స్పందించారు.



**చెరువుల కబ్జాలపై ఆగ్రహం**

పాదయాత్రలో భాగంగా మైసమ్మ చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించిన బండి రమేష్, చెరువు పూడ్చివేత, కబ్జాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువును పూడ్చివేసిన వారిపైనే తిరిగి మట్టిని తరలించేలా చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అనేక చెరువులు కనుమరుగయ్యాయని, ఇప్పుడు వాటి పునరుద్ధరణ కోసం హైడ్రా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. దోమల సమస్యకు పరిష్కారం మైసమ్మ చెరువులో పెరిగిన గుర్రపు డెక్కను తొలగించి, దోమల సమస్యను తగ్గించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యలపై త్వరిత చర్యలు బస్తీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని గుర్తించిన ఆయన, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అభివృద్ధికి నిధుల కొరత లేదని, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని, నిధుల విషయంలో ఎలాంటి లోటు లేదని స్పష్టం చేశారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో తూము వేణు, విటల్ రెడ్డి, బర్కత్ అలీ, జమీర్, మస్తాన్ రెడ్డి, వాజిద్ పాషా, సఫీ, మున్వార్, దినేష్, సుధా, గంధము రాజు, లక్ష్మణ్, ఇమ్రాన్, సోను, మొయినుద్దీన్, సుంకన్న, కనకయ్య తదితరులు పాల్గొన్నారు. బస్తీ సమస్యలపై నేరుగా స్పందిస్తూ, చెరువుల పరిరక్షణకు కఠిన నిర్ణయాలు తీసుకుంటామని బండి రమేష్ హామీ ఇవ్వడం స్థానికుల్లో ఆశలు రేకెత్తించింది.



# కంటోన్మెంట్లో డబుల్ బెడ్రూమ్ పట్టాల పంపిణీ

**లబ్దిదారులకు పట్టాలు అందజేసని మంతి పొన్నం ప్రభాకర్**

**కొందరికే పట్టాలు, నిరాశతో వెనుదిరిగిన మహిళలు**

కంటోన్మెంట్, ఏప్రిల్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ మారేడ్ పల్లి,సిల్వర్ కాంపౌండ్ ప్రాంతాలలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ళను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి బాలంరాయి లోని క్లాసిక్ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం లో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 155 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం పట్టాలు అందిస్తున్నామన్నారు.. 16 సంవత్సరాలు పై బడిన ప్రతి మహిళా మహిళా సంఘంలో సభ్యులు కావాలి..మీరు వడ్డీలేని రుణాలు పొంది ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలని మంత్రి సూచించారు. మెప్మా అధికారులు ప్రత్యేక డ్రైవ్ తీసుకొని హైదరాబాద్ లో ప్రతి మహిళ సంఘం లో సభ్యులుగా చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ తమ సొంత స్థలా లను ప్రభుత్వానికి డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణం కోసం ఇచ్చి ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న పేద ప్రజ లకు తమ చేతుల మీదుగా ఇళ్ళను పంపిణీ చేయ డం ఆనందంగా ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక, ఆర్డీవో సాయిరాం, హౌసింగ్ పిడి అశోక్ చక్రవర్తి, తహసీల్దార్ లు మొహమ్మద్ అసదుల్లా ఖాన్, పాండు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**155 మందిని పిలిచారు......కొందరికే పట్టాలు ఇచ్చారు...**

కంటోన్మెంట్లో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు స్తానిక ఎమ్మెల్యే ప్రకటించడంతో పట్టాలు అందుకునేందుకు లబ్దిదారులు భారీగా తరలివచ్చారు. పట్టాల పంపిణీ కార్యక్రమంలో 155 మంది లబ్ధిదారు లకు ఇవ్వాల్సిన పట్టాల్లో కొందరికే పంపిణీ చేసి మిగిలిన వారిని ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాలకు రావాలని సూచించడంతో లబ్ధిదారులు నిరాశకు గురయ్యారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతీరుపై లబ్దిదా రులు తీవ్ర అసంతృప్తినివ్యక్తం చేశారు. ఏన్నో ఏళ్లుగా ఈ పట్టాల కోసం ఎదురు చూస్తున్నామని, మంత్రి చేతుల మీదుగా పట్టాలు అందుకోబోతున్నామన్న సంతోషం పట్టాలు ఇవ్వకుండా కార్యాలయాలకు రావాలని చెప్పడంతో ఒక్క సారిగా ఈ సంతోషం నీరుగారిపోయిందని వాపోయారు. ఒకేసారి అందరికీ పట్టాలు అందజే యకుం డా ఇలా విడతల వారీగా పంపిణీ చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. పట్టాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నామని, చివరికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని లబ్ధిదా రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక మంత్రి, ఎమ్మెల్యేల ప్రసంగాలు చేస్తున్న సమయంలో లబ్దిదారులు కొంత ఆసహనానికి గురయ్యారు. ప్రసంగాలు తగ్గించి పట్టాలు ఇచ్చేందుకు సమయాన్ని కేటాయిస్తే బాగుండేదని పలువురు అనుకోవడం కనిపించింది. తమ స్వంత భూములు తీసుకుని కట్టించిన ఇండ్లు ఇవ్వడానికే ఏళ్లు గడిచిందని, ఇప్పుడు డిఫెన్స్ అధికారుల అనుమతి తీసుకుని కంటోన్మెంట్ భూముల్లో ఇండ్లు కట్టి ఇస్తామని ప్రజా ప్రతినిధులు చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనని పలువురు విమర్శించారు.

# ట్రాఫిక్ సింగ్నల్స్ వద్ద గ్రీన్ మ్యాట్ రూఫ్ ఏర్పాటు చేయాలి

**చలి వేద్రాలు ఏర్పాటు చేయాలి...**

**డివైఎఫ్ఐ డిమాండ్...**



సికింద్రాబాద్,ఏప్రిల్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్ నగరంలో గత కొన్ని రోజులుగా భారీ స్థాయి లో ఎండలు నమోదు అవుతున్నాయని, రోడ్డు పై వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, ఎండా దెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందనీ, వాహన దారులకు ఉపశమనం కల్పించే విధంగా నగరంలో ప్రధాన సిగ్నల్స్ దగ్గర గ్రీన్ మ్యాట్ తో రూఫ్ ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హైదరాబాద్ కమిటీ, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ కి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం జిహెచ్ఎంసి కమిషనర్ కు డివైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జావీద్ జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉన్నప్పుడు ఏర్పాట్లు చేసారని గుర్తు చేసారు. ఎండ తీవ్రత ఎక్కువగా నమోదు కావడంతో ప్రజలు, ప్రయాణికులు దాహం తీర్చుకోవడానికి ఇబ్బందులకు గురవుతున్నారనీ, బస్టాప్ లలో ముఖ్యమైన రద్దీ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి దాహర్తి తీర్చాలని విజ్ఞప్తి చేసారు.

# హైదరాబాద్ వన్ ఎన్నికల్లో గందరగోళం

**బైలా ఉల్లంఘనలపై కీర్తి సంతోష్ రాజ్ ఫైర్**

**భట్రాజు సంఘంలో కొత్త వివాదం..**

**పరిశీలకుడు లేకుండా ఎన్నికలా..**

**స్థానికులను పక్కన పెట్టారా..**

**అంబర్‌పేట్ గ్రూప్ మెసేజ్‌తోనే ఎన్నికలా..**

**బైలా నిబంధనలు ఎక్కడ..**

**పారదర్శకత ఎక్కడ?**
**మళ్లీ ఎన్నికలు జరపాలని డిమాండ్"**

**హైదరాబాద్ వన్‌లో సభ్యులే లేరా?**
**కీర్తి సంతోష్ రాజ్ ఘాటు ప్రశ్న**

**ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు..**
**సంఘ పెద్దల జోక్యం అవసరం..**

హైదరాబాద్, ఏప్రిల్ 08 : హైదరాబాద్ వన్ భట్రాజు సంఘం అధ్యక్ష ఎన్నికలు వివాదాస్పదంగా మారుతున్నాయి. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, బైలా నిబంధనలు పాటించకపోవడం వంటి అంశాలపై సీనియర్ జర్నలిస్ట్, సామాజికవేత్త కీర్తి సంతోష్ రాజ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియపై అనేక కీలక ప్రశ్నలు లేవనెత్తుతూ సంఘం పెద్దలు, సభ్యులు స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన కోరుతున్నారు.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా భట్రాజు సంఘానికి చెందిన



సభ్యుడిని హైదరాబాద్ వన్ అధ్యక్షుడిగా ఎలా నియమించారనే ప్రశ్న ప్రధానంగా నిలిచింది. సాధారణంగా ఏ జిల్లా అధ్యక్షుడిని ఆ జిల్లాలోని సభ్యులే ఎన్నుకుంటారు. అలాంటప్పుడు ఇతర జిల్లాకు చెందిన వ్యక్తిని హైదరాబాద్ వన్ అధ్యక్షుడిగా ప్రకటించడం ఏ విధంగా సమంజసం అవుతుందని కీర్తి సంతోష్ రాజ్ ప్రశ్నించారు.

ఇంకా, హైదరాబాద్ వన్ పరిధిలోనే భట్రాజు కులానికి చెందిన అర్హులైన సభ్యులు లేరా? అనే సందేహాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు. స్థానిక సభ్యులను పక్కన పెట్టి ఇతర జిల్లాలో నివసించే వ్యక్తిని ఎంపిక చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటని ఆయన నిలదీశారు. ఎన్నికల ప్రక్రియలో అత్యంత ముఖ్యమైన అంశమైన ఎన్నికల పరిశీలకుడి లేకుండా ఎన్నికలు నిర్వహించడంపై కూడా ఆయన మండిపడ్డారు. ప్రతి జిల్లా ఎన్నికల్లో పరిశీలకుడు ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ, హైదరాబాద్ వన్ లో అలాంటి విధానం ఎందుకు పాటించలేదని ప్రశ్నించారు. ఇదే విధంగా ఇతర జిల్లాల్లో కూడా పరిశీలకులు లేకుండానే ఎన్నికలు నిర్వహించారా? అనే అంశాన్ని స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఎన్నికల సమాచారం హైదరాబాద్ వన్ లో నివాసముంటున్న సభ్యులకు తెలియజేయకుండా కేవలం అంబర్‌పేట్ గ్రూప్‌లో సందేశం పెట్టి ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. సంఘానికి చెందిన ప్రతి సభ్యునికి సమాచారం అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకుల పై ఉందని పేర్కొన్నారు.

సంఘ బైలాల ప్రకారం, ఆయా జిల్లాల్లో నివసించే సభ్యులనే ఆ జిల్లాలో పదవులకు ఎన్నుకోవాలని నిబంధనలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని స్పష్టంగా వెల్లడించాలని కీర్తి సంతోష్ రాజ్ కోరుతున్నారు. ఇతర జిల్లాకు చెందిన వ్యక్తిని హైదరాబాద్ వన్ అధ్యక్షుడిగా ప్రకటించడం బైలా ఉల్లంఘన కాదా అనే అంశంపై సంఘ పెద్దలు తక్షణమే స్పందించాలని, లేని పక్షంలో కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ వన్ లో పారదర్శకంగా, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో తిరిగి ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘంలో ప్రజాస్వామ్య విలువలు కాపాడాలంటే ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ వివాదం భట్రాజు సంఘంలో కొత్త చర్చకు దారితీస్తుండగా, సంఘ పెద్దలు తీసుకునే నిర్ణయం ఇప్పుడు కీలకంగా మారింది.

# ప్రభుత్వ టెండర్లలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలి

### తెలంగాణ బీసీ కాంట్రాక్టర్ అసోసియేషన్...

### ధర్నా చౌక్ వద్ద బీసీ కాంట్రాక్టర్ల గర్జన...




సికింద్రాబాద్, ఏప్రిల్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ కాంట్రాక్టర్లందరికీ ప్రభుత్వ పనుల టెండర్లలో 42% రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ బీసీ కాంట్రాక్టర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద గల ధర్నా చౌక్ లో తెలంగాణ బీసీ కాంట్రాక్టర్ అసోసియేషన్ భారీ ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాకు తీన్మార్ మల్లన్న, కాసాని శ్రీనివాస్ గౌడ్, సమ్మయ్య, ఎంబిటి నాయకులు అమ్జదుల్లా ఖాన్ లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వాటా అవకాశం ఉన్నచోట ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మభ్యపెడుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా కాంట్రాక్టర్లు లెస్ లో పనిచేసినా బిల్లు లు సకాలంలో చెల్లించకుండా కాంట్రాక్టర్లను ఇబ్బంది పెడుతున్నారనీ, కాంట్రాక్టర్ లు కుటుంబ సభ్యుల బంగారం అంతా బ్యాంకులో పెట్టి కూలీలను పోషిస్తున్నారని, బిసి కాంట్రాక్టర్ల బిల్లు ఇవ్వకుండా ప్రభుత్వం బీసీల పొట్టలు కొడుతుందని అన్నారు. ప్రభుత్వం బడా నేతలకు, ఆంధ్ర కాంట్రాక్టర్లకు అనుగుణంగా టెండర్ నిబంధనలను మార్చిందనీ, కర్ణాటక, ఏపీ, తమిళనాడు తరహాలో తెలంగాణలో కాంట్రాక్టులు ఇచ్చేలా నియమాలు మార్చాలనీ డిమాండ్ చేశారు. బీసీలకు రావలసిన న్యాయమైన వాటా రాకుండా అడ్డుకుంటే ఊరుకునేది లేదనీ, గత ప్రభుత్వం తో 10సంవత్సరాల ఒక్కణ్ణే పోరాడానని, మిమ్మల్ని గద్దెదింపాడానికి 10 నెలలు సరిపోతుందనీ హెచ్చరించారు. అసోసియేషన్ అధ్యక్షులు సుంకరి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటి సాయికిరణ్ లు మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి టెండర్ నోటీసులో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలు ఆర్థికంగా ఎదిగితే తమ ఆధిపత్యానికి గండి పడుతుందనే కుట్రతోనే ప్రభుత్వం కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదని, తక్షణమే జీవో విడుదల చేయకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. బీసీ కాంట్రాక్టర్ల న్యాయమైన పోరాటానికి ప్రభుత్వం దిగిరావాలని, లేనిపక్షంలో సచివాలయ ముట్టడికి కూడా వెనుకాడబోమని అసోసియేషన్ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎస్. భాస్కరరావు, ట్రెజరర్ గాజుల భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ పట్నం శ్రీశైలం, అడ్వైజర్ ఆర్. హనుమాన్ సాగర్ లతో పాటు రాష్ట్రం నలుమూలల నుండి బీసీ కాంట్రాక్టర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

### -పి ఆర్ టి యూ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి

వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 08 : ఐనవోలు ప్రభుత్వ పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ గా ఇటీవల పదవి విరమణ పొందిన కుచన సరళదేవి పదవి విరమణ కార్యక్రమం హంటర్ రోడ్ వి. ఎస్. ఆర్ గార్డెన్ లో బుధవారం జరిగింది. ఈ కార్యాక్రమానికి ఆవుల వెంకటేశ్వర్లు అధ్యక్షత కుచన సరళ దేవి నీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులు గా హాజరై న వరంగల్ జిల్లా పి ఆర్ టీ యూ అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పదవి విరమణ అనేది వృత్తి రీత్యా మాత్రమే నని ఉపాధ్యాయ వృత్తి జీవిత కాలం కొనసాగించుకోవచ్చని అన్నారు, మరొక ముఖ్య అతిధి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ, తల్లి దండ్రుల తర్వాత, గురువు అనే వారు అత్యంత ప్రాధాన్యత గలవారని, విద్య తోనే వ్యక్తి వికాసం,భవిష్యత్తు ఆధారపడుతుందని అన్నారు. పిల్లల ను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దేది ఒక్క ఉపాధ్యాయ వృత్తి మాత్రమే అని కొనియాడారు. ఐనవోలు మండల విద్యశాఖధికారి పులి ఆనందం మాట్లాడుతూ, సరళదేవి 40సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తి నిబద్దత,లో సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమం సందర్భంగా సన్మానగ్రహిత కుచన సరళదేవి మాట్లాడుతూ, నా వృత్తి లో సహకరించిన ఉపాధ్యాయ, ఉపాధ్యానీయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు




## ఉగాది డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్య శారద

వరంగల్ ( వాయిస్ టుడే) ఏప్రిల్ 08 : T.U.W.J(I.J.U) వరంగల్ జిల్లా శాఖ రూపొందించిన ఉగాది డైరీ ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన ఛాంబర్ లో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కందుల శ్రీధర్, వరంగల్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు జన్నుస్వామి, కూర్ణ వెంకటేశ్వర్లు మహాదేవుని జగదీష్, సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్ , చింతనూర్ రాజు, బాదావత్ బాలాజీ, కార్యవర్గ సభ్యులు ఎండి బాబర్, ఎండి అబ్దుల్ అక్రం, ఎండి హుస్సేన్ పాషా, పల్లెల్ల సోమేశ్వరరావు, కంచర్ల కుమార్, కందుల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధోజు నితీష్ కుమార్ లు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు

### ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం
### పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
### ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు



హనుమకొండ,వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు తెలిపారు. బుధవారం హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రంలోని హసన్‌పర్తి ట్రైనింగ్ సెంటర్‌లో మండలానికి చెందిన 76 మంది లబ్ధిదారులకు 76లక్షల 8వేల 816 రూపాయల విలువ గల చెక్కులను హసన్‌పర్తి తహసిల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యంగా పేద కుటుంబాల్లో కుమార్తెల వివాహ సమయంలో ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు ఎంతో ఉపయుక్తంగా మారాయని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) ద్వారా కూడా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని..అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల ప్రయోజనం చేరేలా ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురామ్ రెడ్డిని కలిసిన గౌడన్నలు



ముదిగొండ మండలం ఏప్రిల్ 8 వాయిస్ టుడే : ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామ్ రెడ్డి మంగళవారం న్యూ లక్ష్మీపురం పర్యటనలో భాగంగా ఆయనను సువర్నాపురం కల్లు గీత సొసైటీ సహకార సంఘం అధ్యక్షులు గడ్డం కుమారస్వామి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీకి ఘనస్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం బాబు గౌడ్ స్వగృహంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీ రఘురామ్ రెడ్డి పాల్గొని స్థానిక నాయకులతో పలు అంశాలపై చర్చించారు. **గీత కార్మికుల సమస్యలు:** గీత కార్మికుల సంక్షేమం, సొసైటీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి కుమారస్వామి గౌడ్, గడ్డం బాబు,అల్లాడి పూర్ణ చందర్ రావు గౌడ్ ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. **స్థానిక అభివృద్ధి:** గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గీత కార్మిక సంఘం ప్రతినిధులు,మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బొడ్రాయి పునర్నిర్మానంపై విచారణ

పెద్ద వంగర, ఏప్రిల్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): బొడ్రాయి ఏర్పాటు స్థలంపై తలెత్తిన వివాదం గ్రామంలో ఉద్రిక్తతలకు దారి తీస్తుండగా, అధికారుల జోక్యంతో సమస్య పరిష్కారానికి మార్గం సుగమమైంది. మండలంలోని చిట్యాల గ్రామంలో బొడ్రాయి ఏర్పాటు స్థలం విషయంలో తలెత్తిన వివాదంపై ఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్ బుధవారం విచారణ చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాన్ని సందర్శించిన ఆయన, సర్పంచ్ ఈదురు బుచ్చమ్మ యాకయ్యతో కలిసి ఇరు వర్గాల అభిప్రాయాలను సేకరించారు. గ్రామానికి చెందిన తన్నీరు మధు ఫిర్యాదు నేపథ్యంలో విచారణ అధికారిగా నియమితులైన ఎంపీడీవో, గ్రామస్తులతో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన స్థలంలో బొడ్రాయి ప్రతిష్ఠించాలనే దిశగా నిర్ణయం తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం శాంతి, సామరస్యాలు అవసరమని సూచించారు. సంప్రదాయాలను గౌరవిస్తూ సంబంధిత శాఖల అనుమతులతో బొడ్రాయి పునః ప్రతిష్ట చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి మహాలక్ష్మి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సుమలత, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ ఎండీ రహీం పాల్గొన్నారు.



## గొర్రెలు, కోళ్ల దొంగతనం -- నలుగురు యువకులు అరెస్ట్

### - ఎస్సైచంద్రకుమార్

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఏప్రిల్-08 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన నలుగురు యువకులు జల్సాలకు అలవాటు పడి గత వారం రోజులుగా సుల్తానాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో గొర్రెలు కోళ్లు దొంగతనాలు చేస్తున్నారు. దానిలో భాగంగా మార్చి ముప్పై ఒకటి రెండు వేల ఇరవై రోజున రాత్రి సమయంలో సుద్దాల గ్రామానికి చెందిన ఒజ్జ రాములు కి సంబంధించిన ఐదు గొర్రెలు అదేవిధంగా ఏప్రిల్ ఆరు తారీకు రెండు వేల ఇరవై ఆరు రాత్రి సమయంలో చిన్న బొంకూర్ గ్రామంలో కల్వల లక్ష్మారెడ్డి మిగతా ముగ్గురు రైతుల దగ్గర దాదాపు ఇరవై కోళ్లు దొంగతనం చేయడం జరిగింది. దీనిపై కేసు నమోదు చేసిన అనంతరం దర్యాప్తు చేసి కనుకుల గ్రామానికి చెందిన నలుగురు యువకులు సిరిపురం రాకేష్, నూనె , అభిలాష్ ,గరిగంటి రాజుకుమార్ ఒక మైనర్ అబ్బాయిని అదుపులోకి తీసుకొని వారిని అరెస్టు చేయడం జరిగింది. వారి వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించినటువంటి ఎర్టిగ వెహికల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రకుమార్ తో పాటు కానిస్టేబుల్ మహేందర్ సిబ్బంది ఉన్నారు..




## ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్-08 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఫేర్‌వెల్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నృత్య ప్రదర్శనలు, పాటలు, వినోదాత్మక కార్యక్రమాలు హాజరైన వారిని అలరించాయి. తమ పాఠశాల జీవితంలోని అనుభవాలను పంచుకుంటూ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పాఠశాల అందించిన విలువలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బంగారంలా మెరవాలని ఆకాంక్షిస్తూ, తమ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో గడిపిన మధురానుభూతులను గుర్తుచేసుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు తమ గురువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కుటుంబానికి భరోసా సీఎంఆర్ఎఫ్ చెక్కు

### వర్షిత్ కుటుంబానికి చెక్ అందజేసిన తుంగతుర్తి రవి.

మేడిపల్లి,వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 08 : 10వ డివిజన్ పీర్జాదిగూడ మాభవాని కాలనీకి చెందిన పుల్కం వర్షిత్ కుటుంబానికి ప్రభుత్వం నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును నేడు తుంగతుర్తి రవి వారి ఆఫీస్ లో పంపిణీ చేశారు. డీసీసీ అధ్యక్షులు వజ్రెష్ యాదవ్ ప్రత్యేక చొరవతో ఈ చెక్కు మంజూరైందని. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు నాయకులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.



వాయిస్
హైదరాబాద్
గురువారం 9 ఏప్రిల్ 2026




## న్యూ లక్ష్మీపురంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ముదిగొండ మండలం ఏప్రిల్ 08 వాయిస్ టుడే: ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. జంగాల రాజేశ్వర్రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా,సాయి రామ్ హాస్పటల్స్ వారి సహకారంతో గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం బాబు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

**నిపుణులైన వైద్యుల సేవలు**

ఈ శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు రోగులకు ఉచితంగా తనిఖీలు నిర్వహించి, అవసరమైన సలహాలు మరియు మందులను సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం డా. సునీల్ కుమార్ జంగాల (MD, DM), డా. స్వాతి జంగాల (MBBS, D. DIAB), డా. వెంకటేష్ పున్న (సర్జికల్ ఆంకాలజీ నిపుణులు), డా. శ్రావణి (MBBS), డా. రేణుక (MBBS), డా. భరత్ (ఫిజియోథెరపిస్ట్) సమన్వయకర్తలు మరియు అతిథులు ఈ కార్యక్రమంలో 'సేవ్ యువర్ లివర్' ఫౌండేషన్ డైరెక్టర్ సామ్యూల్ గడ్డం, మరియు జంగాల రాజేశ్వర్రావు ముఖ్య పాత్ర పోషించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి దేగల సురేష్, పంచాయతీ సిబ్బంది మరియు బర్లగూడెం గ్రామ ప్రతినిధులు ఈ శిబిర నిర్వహణలో చురుగ్గా పాల్గొన్నారు.గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ మరియు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



## శిల్వరాజ్‌కు మందకృష్ణ మాదిగ ఫోన్‌లో భరోసా

**ప్రజా సేవకుడిపై దాడి దురదృష్టకరం- ఎమ్మార్పీఎస్**

ముదిగొండ ఏప్రిల్ 8 వాయిస్ టుడే: ముదిగొండ మండల పరిధిలోని పండ్రేగుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పాము శిల్వరాజ్ ఇటీవల కిడ్నాప్ ఘటనకు గురైన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జాతీయ మరియు జిల్లా నాయుకులు , అలాగే మండల కార్యవర్గ నాయకులు ఆయనను పరామర్శించి సంఘటనపై విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధినేత మందకృష్ణ మాదిగ ఫోన్ ద్వారా పాము శిల్వరాజ్‌తో మాట్లాడి ఆయనకు ధైర్యం చెప్పారు.ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ మీకు అండగా ఉంటుంది. మీ అన్నగా నేను మీతోనే ఉంటాను అంటూ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ప్రజా సేవలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఈ కేసును ఛేదించడంలో పోలీసుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు,ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, వంగూరి ఆనందరావు మాదిగ, పగిడికత్తుల ఈదయ్య మాదిగ, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, మండల ఇంచార్జ్ భద్రం మాదిగ, మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ, పడిశాల నాగేశ్వరరావు మాదిగ, విహెచ్పిఎస్ అధ్యక్షుడు రాంబాబు మాదిగ, వీరస్వామి మాదిగ,మునేష్ మాదిగ, సురేష్ మాదిగ, రమేష్ మాదిగ, నాగరాజు మాదిగ, గోపి మాదిగ, మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.




## సాహిత్యం సమాజానికి ఉత్తేజం కలిగించాలి ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్

ఖమ్మం, ఏప్రిల్ 8 (వాయిస్ టుడే): తెలుగు భాషను పరిరక్షిస్తూ సాహిత్యం సమాజానికి ఉత్తేజం కలిగించాలని ఆంధ్రప్రదేశ్ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మండలి బుద్ధ ప్రసాద్ం కోరారు. బుధవారం వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జరిగిన కీర్తిశేషులు మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాహిత్య సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించిన మండల్ వెంకటకృష్ణారావు అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు అండదండలతో జరిపించారని కొనియాడారు. తెలుగు భాష ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుందని దానిని అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. తెలుగు భాష పరిరక్షించేందుకు కృషి చేయడమే మండలి వెంకటకృష్ణకు నివాళులర్పించడమని ఆస్ఫూర్తితో శత జయంతి ఉత్సవా లు నిర్వహిస్తున్నామన్నారు. ఖమ్మం అంటే డాక్టర్ దాశరధి కృష్ణమాచార్యులు గుర్తుకొస్తారని ఆయన రాసిన కవితలను ఆయన వినిపించారు. ఈ సభకు వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సాధనాల వెంకటస్వామి నాయుడు అధ్యక్షత వహించగా ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అధ్యక్షులు డాక్టర్ గుత్తికొండ సుబ్బారావు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జివి పూర్ణచందు నామవరపు కాంతి శ్వరరావు బుక్క సత్యనారాయణ గాజుల భారతి తిరునగర్ శ్రీనివాసరావు తోటపల్లి సృజన్ కుమార్ మంత్రి ప్రగడ శ్రీనివాసరావు, రామడుగుల లెనిన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని వెంకట కృష్ణయ్య సేవలను కొనియాడారు. ఈ సభలో రచయితలు హుస్సేన్, వీరబాబులను ఘనంగా సత్కరించారు అనంతరం నిర్వహించిన కవి సమ్మేళనం అలంరారించింది.

# రామన్నపేటకు అదనపు జిల్లా (ఏ డీజే) కోర్టును తరలించే ప్రయత్నాన్ని మానుకోవాలి

**- భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నిసంగి విద్యాసాగర్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి):- అదనపు జిల్లా కోర్టును రామన్నపేటకు అధికార యంత్రాంగం తరలించే ప్రయత్నాన్ని విరమించు కోవాలని,ఎట్టి పరిస్థితులలో కూడా ఎడిజే కోర్టును రామన్నపేటకు తరలించవద్దని,భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నిసంగి విద్యాసాగర్ అన్నారు. భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బోనగిరి కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రామన్నపేటకు ఏ డీజే కోర్టును అధికారులు తరలిస్తున్నట్లు తెలియడంతో భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలు ధరించుకుని నిరసన వ్యక్తం చేస్తూ విధులకు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిసంగి విద్యాసాగర్ మాట్లాడుతూ రామన్నపేటకు ఏ డీజే కోర్టును తరలిస్తున్నట్లు సమాచారం అందిందని, అది సమంజసం కాదని, అట్టి ప్రయత్నాన్ని అధికారులు విరమించుకోవాలని ఆయన అన్నారు. ఏ డీజే కోర్టును రామన్నపేటకు తరలించే ప్రయత్నాన్ని మానుకోవాలని, ఈ విషయమై హైదరాబాద్ హైకోర్టుకు వెళ్లి ఉన్నత న్యాయశ్రేణులను కలిసి వినతి పత్రం అందజేయున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా సరే భువనగిరి నుండి రామన్నపేటకు ఏ డి జె కోర్టు తరలించే ప్రయత్నాన్ని అధికారులు మానుకోవాలని, లేని యెడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ విషయమై హైకోర్టు జడ్జిలను కలిసి వినతిపత్రం అందజేసేందుకు ఇదే రోజు హైదరాబాద్ బయలుదేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా న్యాయవాదులు మూడు రోజులుగా కోర్టును బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు, ప్రతి ఒక్క న్యాయవాది తమ విధి బాధ్యతగా ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నిసంగి విద్యాసాగర్ అన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో రంజిత్ గెలుపే లక్ష్యం

**బీఆర్ఎస్ లీగల్ సెల్ నిర్ణయం**

హనుమకొండ, ఏప్రిల్ 8: హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా బిఆర్ఎస్ లీగల్ సెల్ ఉమ్మడి హనుమకొండ- వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుర్రాల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ న్యాయవాది మొలుగూరి రంజిత్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తూ.. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొని, జైలుశిక్షను కూడా అనుభవిస్తూ తన జీవితాన్ని పణంగా పెట్టిన ఉద్యమకారుడిగా మొలుగూరి రంజిత్ సేవలను సమావేశంలో నాయకులు ప్రశంసించారు. న్యాయవాదిగా ఆయనకు ఉన్న అనుభవం, ప్రజా సమస్యలపై అవగాహన దృష్ట్యా హనుమకొండ బార్ అసోసియేషన్‌కు సమర్థ నాయకత్వం అందించగల వ్యక్తిగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ లీగల్ సెల్ సభ్యులు ముక్తకంఠంతో మొలుగూరి రంజిత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని నిర్ణయించారు. ఉమ్మడి హనుమకొండ-వరంగల్ జిల్లా బిఆర్ఎస్ లీగల్ సెల్ విభాగం తరఫున ఈ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సమావేశానికి సీనియర్ న్యాయవాది, మాజీ కార్పొరేటర్ వడ్డీరాజ్ గణేష్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, మాజీ జీపీ తక్కల్లపల్లి శ్యాంసుందర్ రావు, మాజీ పీపీ నబి, సీనియర్ న్యాయవాదులు నారాయణగారి ప్రసాద్, సిద్ధం యుగంధర్, బడికెల వెంకటేశ్వర్ రావు, శ్రీరాం కిరణ్ కుమార్, వసంత్ కుమార్, మిరియాల వేణు పటేల్, మాజీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, ఎక్స్ పీపీ శ్రీధర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ బిక్షపతి తదితరులు హాజరయ్యారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు, న్యాయవాదులు అందరూ ఒకే స్వరంతో మొలుగూరి రంజిత్ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఆయన విజయం ద్వారా న్యాయవాదుల సంక్షేమం, బార్ అసోసియేషన్ అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. చివరగా, ఈ సమావేశాన్ని విజయవంతం చేసినందుకు బిఆర్ఎస్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు గుర్రాల వినోద్ కుమార్ హాజరైన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## నిర్మల్ డిసిసి అధ్యక్షుడి అధ్వర్యంలో బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరికలు

**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డిసిసి వెడ్మ బొజ్జు పటేల్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) ఏప్రిల్ 08 ఉట్నూర్ : ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్మల్ డిసిసి అధ్యక్షుడు , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో జన్నారం మండలం టీజీ పల్లి నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన పెర్క సంఘం మండల అధ్యక్షుడు ,నాయకులు మరియు ఉపసర్పంచ్ ,వార్డ్ మెంబెర్స్. ఈ సందర్భంగా నిర్మల్ డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వానికి ఆకర్షితులై, అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులది అన్నారు.కాంగ్రెస్ పార్టీ కుల, మత, బేధాలు లేకుండా ప్రతి ఒక్కరితో కలిసి సమాజంలో ప్రజల శ్రేయస్సు కొరకు కృషి చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో పెర్క సంఘ మండల అధ్యక్షులు కనగంటి శివలింగు, టీజీ పల్లి ఉపసర్పంచ్ మేర విలాస్ వార్డ్ సభ్యులు కోడి యేసు సురవ్వ, మౌనిక, రమేష్ ,లింగన్న , కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి చంద్రయ్య , రవి , దూట రాజేశ్వర్ , కోడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానను తనిఖీ చేసిన కలెక్టర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 08: నిర్మల్ జిల్లా కేంద్రంలో గుల్జార్ మార్కెట్ ప్రాంతంలో గల బస్తీ దవాఖానను కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో నీ రిజిస్టర్ను ను పరిశీలించి లకు సేవ దృక్పథంతో వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశు భ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజేందర్ అధికారులు సౌమ్య స్థానిక కౌన్సిలర్ తాహీద్ ఉద్దీన్ ఇతర అధికారులు ఇబ్బంది పాల్గొన్నారు.

# వి బి గ్రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట గంగారశీ**



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 08: విబి గ్రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగింది. ఈ పనులలో కడ్తాల్ సాకేర రెండు గ్రామాలకు కూలీలు పాల్గొన్నారు. ఈ పనులను సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట గంగారం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సర్కార్ తీసుకువచ్చిన వి బి గ్రామ్ జి చట్టం వ్యవసాయ కూలీలకు నష్టం చేసే చట్టం .ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. రోజుకు రెండుసార్లు కూలీల ఫోటోలు తీయాలనడం దీనివలన నెట్వర్క్ రాక అనేక గ్రామాలలో పనులు సరిగా జరగడం లేదు .ఉదయం పనిలో చేరినప్పుడు ఒక ఫోటో పని ముగించే టైంలో పని ప్రారంభించిన నాలుగు గంటల తర్వాత మరొక గ్రూప్ ఫోటో తీయాలని నిబంధనలు వ్యవసాయ కూలీలను పనులకు వెళ్ళనీయకుండా చేస్తున్నది. ఉపాధి హామీ పనులను దెబ్బతీయడం లోనే భాగంగా విబి గ్రామజీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది .గ్రామీణ వ్యవసాయ కూలీలకు కొంత ఉపశమనం కలిగిస్తున్న ఉపాధి హామీ పథకం ఎన్డీఏ ప్రభుత్వ పాలన లో క్రమక్రమంగా నీరుగార్చి వెనక్కి తగ్గుతున్నది. సరియైన సమయంలో కూలీలకు కూలీ డబ్బులు చెల్లించకపోవడం, సిబ్బందికి సైతం మూడు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేయడం ,పనిచేసిన కూలీలకు సరియైన కూలీ లభించకపోవడం, ఉపాధి హామీ పనులకు కేటాయించిన బడ్జెట్లో ఏమాత్రం పెరుగుదల లేకపోవడం వలన క్రమంగా ఈ పనులు బంద్ చేసే దిశలో కొనసాగుతున్నవి. ఈ పనులు బంద్ చేయడంలో భాగమే కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ తీరు. 125 రోజులు కొత్త చట్టం ద్వారా పని కల్పిస్తామని చెప్పేటటువంటి ప్రభుత్వం ఆ విధంగా బడ్జెట్లో బడ్జెట్ కేటాయించలేదు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదు. రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులు చెల్లించాల్సి ఉంటే ఈ వి బి గ్రాంజీ చట్టం ద్వారా 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి.కేంద్ర ప్రభుత్వం 60 శాతం చెల్లిస్తామని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించదు కావున ఉపాధి హామీ పనులు ఆగిపోతాయనడానికి నిదర్శనం. వ్యవసాయ కూలీలు విషయాలను గమనించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కొత్త చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని కడ్తాల్ గ్రామ వ్యవసాయ కూలీలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ్తాల్ ,సాకేర గ్రామ ఉపాధి కూలీలు మేకల లక్ష్మి, గంట విజయ ,హేమలత, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

## జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య

## డీఈఓ భోజన్నకు టీయూడబ్ల్యూజే (ఐ జే యూ) వినతి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 08: ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం కల్పించాల్సిన ఫీజు రాయితీలను తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐ జే యూ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి (డి ఈ వో) దర్శనం భోజన్నను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.

### ఫీజు మాఫీపై నిర్లక్ష్యం తగదు

ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య మాట్లాడుతూ.. సమాజ హితం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం గుర్తించిందని, అందులో భాగంగానే వారి పిల్లల విద్య కోసం ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీలు కల్పించిందని గుర్తు చేశారు. అయితే, నిర్మల్ జిల్లాలోని పలు కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయని మండిపడ్డారు. అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ఫీజు మాఫీ ఇవ్వకుండా పూర్తి స్థాయిలో ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

### డీఈఓ సానుకూల స్పందన

జర్నలిస్టుల విజ్ఞప్తిపై జిల్లా విద్యాశాఖాధికారి సానుకూలంగా స్పందించారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ప్రభుత్వ నిబంధనలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఏ పాఠశాలైనా జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వడానికి నిరాకరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, అటువంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం జరిగిన ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ( ఐ జే యూ) జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యోగేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జల్ద మనోజ్, దాసరి వేణు, జిల్లా సంయుక్త కార్యదర్శి హనుమాన్లు, సభ్యులు బ్రహ్మం , గంగారంతదితరులు పాల్గొన్నారు.

# లైన్ మెన్ కు విద్యుత్ షాక్.. తీవ్ర గాయాలు

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం మండలం కేసరపల్లి శివారు వెంకటనరసింహపురం విధులు నిర్వహిస్తున్న లైన్ మెన్ బసవరాజు కు విద్యుత్ షాక్ తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకెళ్తే వెంకటనరసింహపురం లోని 4 వరోడ్డు లో ఒక నివాసానికి మరమ్మతులు చేసేందుకు బసవరాజు విద్యుత్ స్థంభం ఎక్కాడు. వర్క్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి సుమారు అడుగులు ఎత్తులో ఉన్న విద్యుత్ స్థంభం పై నుండి రాజు పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతనిని హుటాహుటిన బంధువులు, స్థానికులు, వైద్య చికిత్స నిమిత్తం విజయవాడలోని ఒక ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బసవరాజు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై విద్యుత్ శాఖ అధికారులు విచారణ చేపట్టారు.



# గన్నవరంలోని శ్రీ చైతన్య ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన ఇంటర్నేషనల్ 'టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్' లెవల్-2 పరీక్షల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వి. శివరామ్, పి.ధరణి ప్రధమ బహుమతులు సాధించగా, జె. హస్వా, అబ్దుల్ ద్వితీయ బహుమతులు, ఆదర్స్ బాబు తృతీయ బహుమతిని అందుకున్నారు. విద్యార్థుల ఈ విజయానికి ఏ.జి.ఎం మురళీకృష్ణ, ఆర్.ఐ ధీరేంద్ర, ప్రిన్సిపాల్ గాయత్రీ దేవి మరియు ఉపాధ్యాయ బృందం సమష్టిగా కృషి చేసి కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా క్రీడల విభాగంలో ఇంటర్ స్కూల్ స్థాయి పోటీల్లో రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన విద్యార్థులకు మెడల్స్, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు గారు విద్యార్థులను అభినందించి, స్వయంగా బహుమతులు అందించారు. కష్టపడి చదివి, అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ×మీూా ఇన్‌చార్జ్ పరసా రజిత గౌసియా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి, విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.



# లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చెక్కుల పంపిణీ

కోనరావుపేట, ఏప్రిల్ 8 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామం నేడు సంక్షేమ సంబరానికి వేదికైంది. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేశామని, త్వరలోనే పెన్షన్ పెంపు ప్రక్రియను కూడా చేపడతామని ప్రజలకు భరోసా ఇచ్చారు. అంతేకాకుండా, మండలంలో నిలిచిపోయిన రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎలాంటి కమిషన్లు లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్ధిదారులకు నేరుగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న కమిషన్ల సంస్కృతికి స్వస్తి పలికిన ప్రజా ప్రభుత్వం ఇదని ఆయన స్పష్టం చేశారు. బావుసాయిపేట సర్పంచ్ షేక్ యాస్మిన్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మహబూబ్నగర్ జిల్లా ఏప్రిల్ 8 (వాయిస్ టుడే) : జడ్చర్ల మండలం ఉదండాపూర్ రిజర్వార్లు లో భూములు కోల్పోయిన బాధితులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇచ్చే పరిహారాన్ని రూ.18 లక్షలకు పెంచి బాధితులకు మంజూరు చేశారు ఉదండాపూర్ చెందిన గ్రామస్తులు బుధవారం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయనకు ,కృతజ్ఞతలను చాటుకున్నారు. ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇది వరకు సింగిల్ ఫ్యామిలీ కింద రూ.6.5 లక్షలు, జాయింట్ ఫ్యామిలీ కింద రూ.16 లక్షలు ఇస్తామని గతంలో ప్రకటించారు. మరియు ఈ పరిహారాన్ని పెంచి ఇప్పిస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చిన అనిరుధ్ రెడ్డి ఆ తర్వాత తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత కూడా ఇచ్చిన మాటపై నిలబడ్డారు. ఉదండాపూర్ నిర్వాసితులు అందరి మంచి కోసం తమ జీవితాలను త్యాగం చేసారని అలాంటి వారికి ఇచ్చే పరిహారం పెంచి ఇవ్వాలని, అలాగే సింగిల్ ఫ్యామిలీ జాయింట్ ఫ్యామిలీ అనే తేడాల్లేకుండా అందరికీ కూడా ఒకే విధంగా పెంచిన పరిహారాన్ని చెల్లించాలని గట్టిగా పట్టుబట్టారు. ఈ విషయం గురించి సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డితో పలుమార్లు సమావేశమై ఉదండాపూర్ నిర్వాసితుల పక్షాన నిలబడ్డారు. అనిరుధ్ రెడ్డి నిర్విరామంగా చేసిన కృషి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఉదండాపూర్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇచ్చే పరిహారాన్ని రూ.18 లక్షలకు పెంచింది, దీంతో గతంలో రూ.6.5 లక్షలు మాత్రమే వస్తుందనుకున్న వారికి కూడా ఇప్పుడు అదనంగా రూ.12నుడి 16 లక్షలు ఇస్తామన్న వారిక అదనంగా రూ.2 లక్షలు చొప్పున ఉదండాపూర్ నిర్వాసితులకు అదనంగా రూ.142 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. పెంచిన ఈ పరిహారంలో రూ.150 కోట్లు ఇటీవల విడుదల చేసింది. మరో రూ.200 కోట్ల వరకూ ఈనెలలోనే విడుదల చేస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే అనిరుధ్ రెడ్డి చేసిన కృషితో తమ జీవితాల్లో వెలుగు వచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఉదండాపూర్ గ్రామ గ్రామస్తులు సర్పంచి మరియు వార్డు సభ్యులు జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. ఈ గ్రామ సర్పంచ్ తంగెళ్లపల్లి శేఖర్, డిప్యూటీ సర్పంచ్ మ్యాతరి నరేష్, వార్డు నంబర్లు జహంగీర్, జ్యోతి శేఖర్, సుధారాణి లింగం గౌడ్ పార్టీ నేతలు జడ్చర్ల మల్లయ్య, పాతింటి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.




# కొరటికల్ గ్రామ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ప్రత్యేక బడిబాట డ్రైవ్ కార్యక్రమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఏప్రిల్ 08: నిర్మల్ జిల్లా కేంద్రంలోని మామడ మండల కొరటికల్ గ్రామ ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల ఉపాధ్యాయులు పీఎం శ్రీ బడిబాట స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు, వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న వసతులు మరియు పిల్లలో నేటి సమాజానికి అవసరం అయ్యే స్కేల్స్ మరియు విద్యార్థుల బడిబాట బోధనలో అభివృద్ధి చైతన్యం కొరకు నేటి బాలురే రేపటి పౌరులు అనే అంశంతో పిల్లలను పాఠశాలలలో విద్య బోధనకై పంపించే బాధ్యతల గురించి గ్రామ ప్రజలతో కలిసి వివరించారు పీఎం శ్రీ బడిబాట స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 08: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల్ జామ్ గ్రామ శివారులో అనుమతి లేకుండా అక్రమ ఇసుక తరలిస్తున్నారు. ఇసుక తరలిస్తున్న వ్యక్తి నావతు గణేష్ ను గుర్తించారు. స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్ ను తుది పరిచర్య నిమిత్తం తాసిల్దార్ కు అప్పగించారు అక్రమ ఇసుక రవాణా గురించి తెలిసిన ప్రజలు డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ చొరవతో వీరవల్లి తిరుపతమ్మ గుడి నుంచి రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డు మహార్ధశ



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): వీరవల్లి తిరుపతమ్మ గుడి నుంచి రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డు మహార్ధశ...గ్రామ నాయకులు విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక చొరవ తీసుకోవడంతో నూతన రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.. ఈరోడ్డు నిర్మాణం పూర్తి అయితే ప్రయాణీకులు కష్టాలు చాలా వరకు తీరనున్నాయి, గతంలో ఈ రహదారి గుంతలు ఏర్పడి అధ్వానంగా తయారైంది. వీరవల్లి మల్లివల్లి కొమ్మూరు ప్రాంతాల్లో పరిశ్రమలు అధికంగా ఉండటంతో నిత్యం భారీ వాహనాలు ఈ రహదారి నుంచే రాకపోకలు సాగిస్తుంటాయి. వీటి ధాటికి రహదారులు పూర్తిగా పాడైన పరిస్థితి ఈ నేపథ్యంలో గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజాదర్బార్ ద్వారా ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన అయన అధికారులతో మాట్లాడి నిధులు తక్షణమే విడుదల చేయించారు.. అతితక్కువ కాలంలో రోడ్డు నిర్మాణం పనులు పూర్తికావడం పట్ల గ్రామస్తులు, కళాశాల, స్కూల్ విద్యార్థుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వేసవి సెలవుల్లో సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోకండి

## వీరవల్లి ఎస్ ఐ సత్యం సురేష్.



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): పరీక్షలు ముగిసి వేసవి సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులు, చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వీరవల్లి ఎస్ ఐ సత్యం సురేష్ కోరారు. సరదా కోసం పిల్లలు, యువకులు గ్రామాలు, పట్టణాల శివార్లలోని కుంటలు, చెరువులు కాలువలు, బావుల వద్దకు లేదా ఈతకు వెళ్లకుండా జాగ్రత్తపడాలని సూచించారు. గతంలో ఇలాంటి ప్రమాదకర జలాశయాల్లోకి వెళ్లి పలువురు మృత్యువాత పడి కుటుంబాలకు తీరని విషాదం మిగిల్చిన సంఘటనలు ఉన్నాయని వీరెల్లి ఎస్ ఐ సత్యం సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని కోరారు. ఈతకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే సరదాగా వెళ్లిన పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని వీరవల్లి ఎస్ ఐ సత్యం సురేష్ హెచ్చరిస్తున్నారు వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ, వారు ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈత రాకపోతే కలిగే ప్రమాదాల గురించి చిన్నారులకు అవగాహన కల్పించాలని సూచించారు. జలాశయాలు, బావులు, కాలువలు, చెరువులు, కుంటల్లో ఈత కొట్టేముందు, ఈత తెలిసిన వారు కూడా నీటి లోతును కర్రల సాయంతో ముందుగా పరిశీలించుకోవాలన్నారు. నీటి ప్రవాహ వేగం ఎక్కువగా ఉంటే ఈతకు వెళ్లకూడదని, విహారయాత్రలు లేదా తీర్థయాత్రలకు వెళ్లినప్పుడు లోతు తక్కువగా ఉన్న ప్రదేశాల్లోనే స్నానం చేయాలని, లోపలికి వెళ్లరాదని, ఈత రాకపోయినా స్నేహితులు బలవంతం చేయకూడదని ఎస్ ఐ స్పష్టం చేశారు..ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా ప్రమాదం సంభవించిన వెంటనే డయల్ 112 కు లేదా వీరవల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని వీరవల్లి ఎస్ ఐ సత్యం సురేష్ సూచించారు.

# రామవరప్పాడులో ఏడో రోజుకు చేరిన 'అమ్మ-నాన్న మజ్జిగ' పంపిణీ




కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): వాసవి జాగృతి ఇంటర్నేషనల్ 'పితృదేవోభవ' క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రామవరప్పాడులో నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం బుధవారంతో విజయవంతంగా ఏడో రోజుకు చేరుకుంది.

వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని సామాజిక బాధ్యతగా చేపట్టిన ఈ 'అమ్మ-నాన్న మజ్జిగ' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. నేటి కార్యక్రమానికి దాతలుగా ఉప్పల పరమేశ్వరరావు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. సేవా దృక్పథంతో ముందుకు వచ్చి బాటసారుల దాహం తీర్చేందుకు వారు చేసిన ఆర్థిక సహకారాన్ని క్లబ్ సభ్యులు కొనియాడారు. శ్రీ వెంకమ్మ పేరాంటలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, మజ్జిగ పంపిణీని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఎండలు మండిపోతున్న ఈ సమయంలో బాటసారులకు, కార్మికులకు చల్లని మజ్జిగ అందించడం ఎంతో పుణ్యకార్యం. వాసవి జాగృతి ఇంటర్నేషనల్ క్లబ్ వారు నిరంతరాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరం" అని పేర్కొన్నారు. ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమ విజయంలో క్లబ్ ప్రతినిధులు కీలక పాత్ర పోషించారు. క్లబ్ అధ్యక్షులు జూలూరు నాగేశ్వరరావు, సెక్రటరీ వుడత్తు నరేంద్ర మాట్లాడుతూ.. సమాజ సేవలో భాగంగానే ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, దాతల సహకారంతో దీనిని దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మన సుబ్బారావు, మాదాల రాఘవయ్య పాల్గొని పంపిణీ చేశారు. దాహంతో అల్లాడుతున్న బాటసారులు, వాహనదారులు, కూలీలు ఈ వినియోగించుకుని నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

వాయిస్

హైదరాబాద్
గురువారం 9 ఏప్రిల్ 2026



## శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు బీసీ సంఘాల సంఘీభావం

కరీంనగర్, ఏప్రిల్ 08 (వాయిస్ టుడే): శాతవాహన వైస్ ఛాన్సలర్ పై బురద చల్లడం మానుకోవాలని బీసీ సంఘాల నేతలు హెచ్చరించారు.శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ కు మద్దతుగా దురుద్దేశంతో చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని అన్ని బిసి సంఘల నేతలు శాతవాహన యూనివర్సిటీ గేటు ముందు సంఘీభావం తెలిపారు.యూనివర్సిటీ పనితీరు కు మెరుగైన చర్యలు చేపడుతున్న విసిని కొంతమంది కావాలని అడ్డు తగులుతున్నరని విమర్శించారు. ప్రభుత్వ జీతా భత్యం పొందుతూ పనిచేయ కుండా కొంతమంది రాజకీయాలు చేస్తూ యూనివర్సిటీ పరువు తీస్తున్నారని విమర్శించారు.బిసి వర్గాలు ఉన్నత పదవులలో వుంటే తట్టుకోలేక అక్కసు వెళ్లగక్కుతూన్నారని ఆరోపించారు. విద్యార్థుల ప్రగతి కోసం పనిచేస్తున్న విసీని పనిగట్టుకొని వెనక్కే లాగే కుట్రలు మానుకోవాలని హెచ్చరించారు.బిసి వర్గాల మీద అనవసర ఆరోపణలు,బురద చల్లడం మానుకోవాలని సూచించారు.బిసి ఉద్యోగులకు మంచి పేరు వస్తే తట్టుకోలేక ఒక వర్గం పేరు చెప్పుకొని కొంత మంది బిసిల మనో స్థైర్యం దెబ్బ తీయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు,బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం,బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్,బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బొల్లం లింగమూర్తి,బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు,బీసీ యువజన సంఘం అధ్యక్షులు నర్సింగొజు శ్రీనివాస్, మాదాసు సంజీవ్,పట్టణ అధ్యక్షులు హనుమాన్ల నితిన్,బీసీ కొత్తపల్లి మండల ప్రధాన కార్యదర్శి కుంట చంద్రయ్య,గరిగ కోటేశ్వర్, లింగంపల్లి శ్రీనివాస్,వంగల రవి గోపాల్, పొన్నాల తిరుపతి,కల్వ మధుబాబు,కే సతీష్, బీసీ సంఘాల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా యాదగిరి సునీల్ రావు బాధ్యతల స్వీకరణ

కరీంనగర్, ఏప్రిల్ 08(వాయిస్ టుడే): నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా నూతనంగా ఎన్నికైన యాదగిరి సునీల్ రావు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.కరీంనగర్ నగరపాలక సంస్థ లోని తన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ యాదగిరి సునీల్ రావును శాలువతో సత్కరించి డిప్యూటీ మేయర్ కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో మేయర్ కోలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ అందర్నీ కలుపుకొని నగరంలో ఏ సమస్య లేకుండా పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేసి కరీంనగర్ ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,మున్సిపల్ సిబ్బంది, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళ రమేష్,బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపల్‌లో బేరసారాలు షురూ అవినీతి జోరు

**మున్సిపల్ అధికారుల అవినీతిపై ఆధారాలతో సహా బట్టబయలు**

**వసూళ్ల రాజ్యానికి కేరాఫ్ అడ్రస్**



కరీంనగర్, ఏప్రిల్ 08 (వాయిస్ టుడే): మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై కరీంనగర్ మాజీ మేయర్,రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్,58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ఇటీవల జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాల్లో బయటపడిన అవినీతి మాదిరిగానే, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా భారీ అక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.పన్నుల విషయంలో, అడ్వర్టైజ్‌మెంట్ ఫీజుల వసూళ్లలో లోపాలు వంటి అంశాలు టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి పరాకాష్టగా నిలిచాయని విమర్శించారు.కరీంనగర్ నగరపాలక సంస్థలో టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతికి నిలయంగా మారిందని మాజీ మేయర్,రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్,బీఆర్ఎస్ నాయకులు సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. నగరంలో నూతనంగా విలీనమైన గ్రామాల్లో 'నయా దందా' మొదలైందని సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. చింతకుంట ప్రాంతంలోని సర్వే నంబర్ 439లో ఉన్న 2 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని ఒక బీజేపీ నాయకుడు ప్లాట్లు చేసి బహిరంగంగా మార్కెట్‌లో అమ్ముకుంటున్నాడని స్వయంగా ఆధారాలను బయటపెట్టారు.ఇంకా అనేక సర్వే నంబర్ల చిట్టా మా దగ్గర ఉందని , వదిలిపెట్టబోమని హెచ్చరించారు. నగరంలో నూతనంగా విలీనమైన అల్గునూరులో ప్రభుత్వ భూములను అక్రమార్కులు ఎటువంటి అనుమతులు లేకుండానే టౌన్ ప్లానింగ్ అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను,సాగు భూములను ఓపెన్ ప్లాట్లుగా మార్చి, రక్షణ కోసం కాంపౌండ్ వాల్స్ నిర్మించి యథేచ్ఛగా అమ్ముకుంటున్నారని సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. అపార్ట్‌మెంట్లలో 10శాతం కంటే ఎక్కువ డీవియేషన్ ఉన్నా, ఒక్కో ఆక్యుపేషన్ సర్టిఫికెట్ కోసం రూ. 13 లక్షల నుండి రూ. 18 లక్షలు వసూలు చేసి అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు.రెండుసార్లు రిజెక్ట్ అయిన ఫైల్,మూడోసారి డబ్బులు ముడితే ఎలా ఓకే అవుతుందని నిలదీశారు.మున్సిపల్ బడ్జెట్ కంటే టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి సంపాదన భారీగా ఉందని,ఇక్కడికి బదిలీపై వచ్చే అధికారులు 'గోన సంచులు' తెచ్చుకుని మరీ వసూళ్లకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే పేదవాడికి వంద సాకులు చెప్పి ఇబ్బందులు పెట్టే అధికారులు,అనుమతులు లేకుండా కోట్లు వెచ్చించి నిర్మించే అక్రమ కట్టడాల వైపు కన్నెత్తి చూడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్యుడిపై ప్రతాపం చూపే అధికారులు,కోట్లు కొల్లగొడుతున్న అక్రమార్కుల ముందు మోకరిల్లుతున్నారని మండిపడ్డారు. ఇటీవల నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో కమిషనర్ లేకుండానే టౌన్ ప్లానింగ్ అధికారులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ భేటీ అవ్వడం వెనుక ఉన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు.పేపర్లలో 'బండి ఫైర్' అని వార్తలు రావడం కేవలం కంటితుడుపు చర్యేనని, లోపల బేరసారాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వెంటనే "మున్సిపల్ సెక్షన్ 26 ప్రకారం అవినీతి అధికారులపై వెంటనే వేటు వేయాలి.వ్యవసాయ భూములను కమర్షియల్ గా మార్చి, ల్యాండ్ యూజ్ కన్వర్షన్ లేకుండానే అక్రమ లేఅవుట్లు పెడుతున్న వారిపై జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు చెత్తతో చెత్త రాజకీయాలు చేస్తున్నాయి

**పాడి కౌశిక్ రెడ్డి,**
**బండి సంజయ్ కుమార్ డబుల్ డ్రామాలు**

**మానర్ రివర్ ఫ్రంట్ కోసం మానేర్ చుట్టూ**
**తిరిగిన గంగులకు**
**డంపు యార్డు కనబడలేదా**

**కరీంనగర్లో చెత్త పేరుకు పోవడానికి**
**కారణం బిఆర్ఎస్,బిజేపి ప్రభుత్వాలు కాదా**

**ఏడేళ్లు ఎంపీగా,రెండేళ్లు కేంద్రమంత్రిగా**
**బండి సంజయ్ కుమార్ చేసింది ఏంటి**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**
**తీవ్ర విమర్శలు**



కరీంనగర్, ఏప్రిల్ 08(వాయిస్ టుడే): డంపు యార్డు విషయంలో బిజెపి,బీఆర్ఎస్ రెండు పార్టీలు చెత్తతో చెత్త రాజకీయాలు చేస్తున్నాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో స్మార్ట్ సిటీ నిధులలో కోట్ల రూపాయలు కొల్లగొట్టి అవినీతి పాలన చేశారని మండిపడ్డారు.కరీంనగర్ లో గుట్టలు గుట్టలుగా చెత్త పేరుకు పోవడానికి ప్రధాన కారణం గత బిఆర్ఎస్ పార్టీ అసమర్థ పాలన కాదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.గత ఏడాదిజనవరి 24 న కేంద్ర పురపాలక శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో తెగ హడావిడి చేసి డంపు యార్డ్ సమస్యకు పరిష్కారం చూపుతామన్న బండి సంజయ్ కుమార్ ఇప్పుడు డంపు యార్డు విషయంలో రెండు నాలుకల ధోరణి అవలంబిస్తున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.చెత్తను తరలిస్తామని అడ్డగోలు హామీలు ఇచ్చి మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓట్లు దండుకున్నారని ఆరోపించారు.కరీంనగర్లో ఒకటి హుజురాబాద్ లో మరొకటి మాట్లాడుతూ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కరీంనగర్ లోని డంప్ యార్డ్ లో చెత్తను తొలగించే విషయంలో బండి సంజయ్ కేంద్రం నుంచి ఒక్క రూపాయి అయినా తెచ్చారా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం వాటాను దాచి కరీంనగర్ ను కేంద్రమే అభివృద్ధి చేస్తుందని అబద్ధాలు చెప్పారని,ఇప్పటికైనా ప్రజలకు భ్రమలు కల్పించడం మానుకోవాలని అన్నారు. హుజురాబాద్ లో బీఆర్ఎస్ బిజెపి నేతలు దీక్షల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని,ఉరేసుకొని చస్తామంటూ పల్టీలు కొడుతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్, బిజేపీ పార్టీల వారిని ప్రజలు ఉరికించి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.బీఆర్ఎస్ నేతలు ఉరేసుకోవాల్సిన అవసరం లేదని,ప్రజలే ఉరివేస్తారని అన్నారు.కరీంనగర్ లోని డంప్ యార్డులో చెత్తను పూర్తిగా తొలగించి వెస్ట్ ఎనర్జీ ప్లాంట్ ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి ఎటువంటి నిల్వ లేకుండా చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తారని అన్నారు.చెత్త నిల్వ లేనప్పుడు అది సిర్సపల్లి లో ఏర్పాటు చేసిన ఎక్కడ ఏర్పాటు చేసినా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగవని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైనా డంప్ యార్డ్ విషయంలో బిజెపి బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తాజొద్దీన్, పిట్టల రవీందర్,కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,వరాల నర్సింగం, పర్వతం మల్లేశం,కాంతాల జగన్ రెడ్డి, నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సరిల్ల ప్రసాద్,ఇక్రమ్ సిఖిందర్, కొట్టె ప్రభాకర్, ఖలీల్, దేవేందర్ పటేల్, హనీఫ్ పాల్గొన్నారు.

# జనగణన నమోదు చాలా సులువు

**https://se.census.gov.inను సందర్శించండి**

**తొలి దశలో మీ ఇల్లు,సౌకర్యాల వివరాలను పూర్తి చేయండి**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**

**ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి**
**జనగణన నమోదును వివరించిన కేంద్ర జనగణన అధికారులు**

**డిజిటల్ విధానంలో ఇల్లు, సౌకర్యాల వివరాలను**
**నమోదు చేసిన కేంద్ర మంత్రి**



కరీంనగర్,ఏప్రిల్ 08(వాయిస్ టుడే): జనగణన అధికారుల ప్రమేయం లేకుండానే ఇంట్లో నుండే డిజిటల్ విధానంలో సొంతంగా ప్రతి ఒక్కరూ జనగణన వివరాలను నమోదు చేసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈ నెలలో ప్రారంభమైన జనగణనలో భాగంగా తొలిదశలో హౌజ్ లిస్టింగ్ (ఇంటి వివరాలు), హౌజింగ్ సెన్సెస్ (ఇంట్లోని సౌకర్యాల) వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. అందు కోసం https://se.census.gov.in వెబ్ సైట్ సందర్శించాలని సూచించారు. జాతీయ రిజిస్ట్రార్ జనరల్, జనాభా గణాంకాల కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్, జాయింట్ డైరెక్టర్ దీరజ్ జైన్ తోపాటు ఆ విభాగానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు న్యూఢిల్లీలోని కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసానికి విచ్చేశారు. జనగణనలో భాగంగా తొలిదశలో చేపడుతున్న హౌజ్ లిస్ట్, హౌజింగ్ సెన్సెస్ వివరాలను వివరించారు. తొలిదశలో లోకేషన్ డిటైల్స్,ఒక కుటుంబం ఉండే ఇల్లు,ఆఫీస్,సౌకర్యాల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ ఇంట్లోనుండే స్వీయ ఎన్యుమరేషన్ ను నమోదు చేసుకునేందుకు వెబ్ సైట్ ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బండి సంజయ్ డిజిటల్ విధానంలో సొంతంగా తన ఇల్లు,ఇంట్లోని సౌకర్యాల వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో డిజిటల్ విధానంలో జనగణన నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. తద్వారా భారత అభివృద్ధిని మరింత వేగవంతం చేసి,వికసిత భారత్ లక్ష్య సాధనకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో ఈ మహత్తర జాతీయ కార్యక్రమాన్ని కాగితాలతో పనిలేకుండా డిజిటల్ సాధనాలతో నిర్వహించడం, పౌరులకు స్వీయ ఎన్యూమరేషన్ అవకాశాన్ని కల్పించడం ద్వారా జనగణన దిగ్విజయవంతం అవుతుందని అన్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ప్రజలు స్వీయ ఎన్యూమరేషన్ పోర్టల్ ద్వారా తమ వివరాలను సమర్పించేందుకు ముందుకు వస్తుండటం సంతోషదాయకమని చెప్పారు. ప్రతి ఒక్కరూ అధికారిక పోర్టల్ https://se.census.gov.inను సందర్శించి స్వీయ ఎన్యూమరేషన్ పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.

# కరీంనగర్ జిల్లా జాగృతిలోకి కొనసాగుతున్న చేరికలు

**కవిత నాయకత్వంపై విశ్వాసంతో**
**మహిళా నాయకురాలు జాగృతిలో చేరిక**



కరీంనగర్, ఏప్రిల్ 08 (వాయిస్ టుడే): నగరానికి చెందిన జాగృతి మహిళ విభాగం జిల్లా నాయకురాలు బశెట్టి కృష్ణవేణి మరియు రూపల ఆద్వర్యంలో పలువురు మహిళ నాయకురాళ్ళు తెలంగాణ జాగృతిలో చేరారు.వారికి జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ కండువా కప్పి జాగృతిలోకి సాదరంగా ఆహ్వానించారు.జిల్లా కార్యాలయంలో ఎర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చేరికల అనంతరం మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో జాగృతి రోజురోజుకు బలోపేతం అవుతుందని గ్రామస్థాయి నుండి స్వచ్ఛందంగా జాగృతిలో చేరుతాం కవిత నాయకత్వాన్ని బలపరుస్తాం అని చాలామంది నాయకులు మహిళ నాయకురాలు ముందుకు వచ్చి జాగృతిలో చేరుతున్నారని దీనితో చాలా స్పష్టంగా అర్థం అవుతుంది ప్రజలకు కవిత నాయకత్వం పైన సంపూర్ణమైన విశ్వాసం ఉందని నిత్యం ప్రజా సమస్యలు ప్రస్తావిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి రోజు కవిత ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంది రాష్ట్ర రాజకీయాల్లో ప్రతిపక్షం అనేది లేకుండా పాలకపక్షం ప్రతిపక్షం రెండు కలిపి పాలన చేస్తున్నాయి వాస్తవానికి ప్రజా సమస్యల మీద ఈ ప్రభుత్వాన్ని కేవలం జాగృతి సంస్థనే ప్రశ్నిస్తుంది పోరాడుతుంది ప్రధాన ప్రతిపక్షం ఈరోజు ప్రభుత్వానికి తొత్తుగా మారి ప్రజా సమస్యలను గాలికి వదిలేసింది అదేవిధంగా భారతీయ జనతా పార్టీ రేవంత్ రెడ్డి తో కుమ్మక్కై చోటే బాయ్ బడే భాయ్ అనే పద్ధతిలో ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారు వామపక్షాలు ఎలాగో ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నాయి అంటే ఈ రాష్ట్రంలో కేవలం ప్రతిపక్ష పాత్ర కవితమ్మ ఒక్కతే ప్రోత్సహిస్తుంది అని చెప్పడానికి వెలుగుమట్ల బాధితుల పక్షాన నిలిచిన సంఘటననే ప్రజలు అర్థం చేసుకోవాలి.ఈనెల 25న కవిత నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా తెలంగాణ అస్తిత్వంతో తెలంగాణ జాగృతి ఒక తిరుగులేని రాజకీయ శక్తిగా రూపాంతరం చెందబోతుంది అటువంటి సందర్భంలో తెలంగాణ నలుమూలల నుండి 25న జరిగే సమావేశానికి పెద్ద ఎత్తున ప్రజలు రావడానికి సిద్ధమవుతున్నారు. కరీంనగర్ జిల్లా నుండి కూడా ప్రతి గ్రామము నుండి పార్టీ ఆవిర్భావ సభకు మేం పాల్గొంటాం మేము వస్తాం అని సమాచారం ఇస్తున్నారు దీన్నిబట్టి చూస్తేనే ప్రజలలో కవిత నాయకత్వానికి ఎంత విశ్వాసం ఉందో అర్థం అవుతుంది రానున్న రోజుల్లో నూతన రాజకీయ పార్టీగా తెలంగాణ హక్కుల కోసం తెలంగాణ అభివృద్ధి కోసం మహిళలు యువత బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కవిత పనిచేస్తుందని జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు హంకం శివరాణి జిల్లా సీనియర్ నాయకులు రంగారవేణి లక్ష్మణ్, గాలిపల్లి రత్నాకర్ చారి,గర్శకుర్తి విద్యాసాగర్ పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**